# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 15, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు






పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

## మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలి


ప్రభాతవార్త, సూర్యాపేట

మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించే ఈ విషయంలో యువత ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు.

11లో

## టికెట్ల ఖరారుకు బిజెపి కసరత్తు

- ధరఖాస్తుల పరిశీలన ప్రారంభం
- మెజార్టీ స్థానాల్లో గెలుపుపై దృష్టి
- తెలంగాణ విమోచన దినోత్సవ విజయవంతానికై ఫోకస్




ప్రభాతవార్త, సూర్యాపేట

జరగబోయే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల టికెట్ల ఖరారుపై బిజెపి అధిష్టానం దృష్టిసారించింది. ధరఖాస్తుల స్వీకరణ ఈ నెల 4న ప్రారంభించి 10న ముగించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద మొత్తంలో ధరఖాస్తులు రావడంతో వడపోత ప్రారంభించారు. ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి గట్టి పోటీనిచ్చే గెలుపు గుర్రాలకు టికెట్లు ఇచ్చేందుకు పార్టీ అధిష్టానం కసరత్తు ప్రారంభించింది. అధిక సంఖ్యలో ఆశావహులు ధరఖాస్తులు చేసుకోవడంతో జిల్లాల, నియోజకవర్గాల వారీగా వేరు చేసి ధరఖాస్తుల పరిశీలన ప్రక్రియను కొనసాగిస్తున్నారు. పార్టీలో కొందరు సీనియర్లు ధరఖాస్తులు చేసుకోలేదు. అయినప్పటికీ వారు ధరఖాస్తులు చేసినట్లుగా పరిగణిస్తూ గెలిచే అవకాశాలు మెండుగా ఉంటే టిక్కెట్లు ఖరారు చేసేందుకు పార్టీ అధిష్టానం నిర్ణయించింది.

వివరాలు 2లో..

## కాంగ్రెస్ వైపు కామ్రేడ్ల చూపు

- ఎర్రజెండాలతో పొత్తు కుదిరితే సీటెవరికి..?
- రక్తికడుతున్న రాజకీయం



నల్లగొండటౌన్ ప్రభాతవార్త

బిఆర్ఎస్‌తో దోస్తికి చెక్ పడటంతో .. కామ్రేడ్ల చూపు కాంగ్రెస్ వైపు మళ్లింది. ఇప్పటికే చర్చలు జరుగుతున్నట్లు వార్తలు వినవస్తున్నాయి. ఇదే జరిగితే నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడెం సీటు ఎవరికి దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మరో కిలకమైన నియోజకవర్గం మిర్యాలగూడెం. ప్రస్తుతం ఇక్కడ నుంచి బిఆర్ఎస్ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ నుంచి గెలిచిన భాస్కర్‌రావు ...ఆ తర్వాత మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో గులాబి కండువా కప్పుకున్నారు.

## ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలి: కలెక్టర్ ఆర్.వి.కర్ణన్





16లో...

## సోనియాగాంధీ బహిరంగ సభకు తరలిరండి

ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

16లో...

- 4 కోట్ల తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ అధికారాన్ని కోరుతున్నారు
- నల్లగొండలో పోటీ చేసేది నేనే .. 50వేల మెజార్టీ గెలిచేది పక్క

## పెరగని గుండాల పీహెచ్‌సీ స్థాయి





- అందని ద్రాక్షలా మారిన ఆరోగ్య సేవలు
- న్యూట్రిషన్ కిట్స్ తీసుకోవాలంటే ఆలేరు ఆసుపత్రికి వెళ్ళాల్సిందే
- గర్భిణీ స్త్రీలకు తప్పని తిప్పలు
- ఏళ్ళ తరబడి పోస్టులన్నీ ఖాళీలే
- కనికరం చూపని అధికార యంత్రాంగం

గుండాల, ప్రభాతవార్త : జిల్లాకే మారుమూల ప్రాంతం గుండాల మండలం. ఇక్కడ ఉన్నదే ఏకైక పీహెచ్‌సీ ఇది. ప్రభుత్వం ఒకవైపు కార్పొరేట్ స్థాయిలో గ్రామీణ పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అప్‌గ్రేడ్ చేస్తూ మెరుగైన సేవలు అందించేందుకు శ్రీకారం చూడుతున్నా గుండాల ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం రూపురేఖలు మాత్రం మారడం లేదు. ప్రభుత్వ ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వంతో పీహెచ్‌సీలో గతంలో ఉన్న 24 గంటల వైద్య సేవలు అందే అవకాశాలు కోల్పోయారు. ఫలితంగా గుండాల పల్లె ప్రజానీకానికి మెరుగైన వైద్య సేవలు అందాలంటే సుమారుగా 60 కిలోమీటర్ల దూరం దాటితే తప్ప వైద్య సేవలు అందలేని దుస్థితి దాపురించింది.

2లో...

# కాంగ్రెస్ వైపు.. కామ్రేళ్ల చూపు ...!

మొదటి పేజీ తరువాయి

2018 ఎన్నికలలో ఆయన బిఆర్ఎస్ కారు గుర్తుపై గెలిచి రెండవసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2023 ఎన్నికల కోసం కూడా గులాబి బాస్ ఆయనకే టికెట్ ఇచ్చారు. ఈ నియోజకవర్గ బిఆర్ఎస్‌లో ఎలాంటి గ్రూప్ తగాదాలు లేకపోవడంతో ఆ పార్టీ నాయకత్వం గుండెల మీద చేతులు వేసుకొని ఉంది.

### రక్తికడుతున్న కాంగ్రెస్ రాజకీయం ..

మరోవైపు ఈ నియోజకవర్గం నుంచి మెజార్టీ పర్యాయాలు ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ పరిస్థితి డైలమాలో ఉంది. నల్లగొండ జిల్లాలో అత్యధికంగా ఇక్కడ నుంచి 18 మంది కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో సీనియర్ నాయకుడు కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్‌రెడ్డి కూడా ఉన్నారు. డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్ సైతం తనకే టికెట్ కావాలంటున్నారు. మరోవైపు గడిచిన నాలుగేళ్ళుగా మిర్యాలగూడ కాంగ్రెస్‌లో అన్నీ తానై వ్యవహరిస్తున్న బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) టికెట్ కోసం గట్టి పోటీదారుగా ఉన్నారు. వీరే కాకుండా ఇంకా పలువురు టికెట్ ఆశిస్తున్నారు. తన తండ్రి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేకుండా పార్టీలో తన సీనియారిటీని కూడా పరిగణనలోకి తీసుకొని టికెట్ కేటాయించాల్సిందేనని, ఒకే కుటుంబానికి రెండు టికెట్లు అన్న ప్రశ్నలు లేవనెత్తవద్దని, తన అర్హతలను పరిశీలించి టికెట్ ఇవ్వాలని జానారెడ్డి తనయుడు రఘువీర్‌రెడ్డి కోరుతున్నారు. మరోవైపు మున్సిపల్ ఎన్నికలలో అత్యధిక కౌన్సిలర్ స్థానాలు గెలిపించి, మున్సిపాల్టీలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్నానని, తనకే టికెట్ కావాలని బిఎల్ఆర్ డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు జానారెడ్డికి దగ్గరి అనుచరుడిగా ఉన్న నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉన్న డి.శంకర్‌నాయక్ కూడా తన వాదన తాను వినిపిస్తున్నారు. ఈ పరిస్థితులలో ఇక్కడి దరఖాస్తులను వడబోయడం టిపిసిసి నాయకత్వానికి విషమ పరీక్షే.

### వికటించిన బిసి ప్రయోగం..

2014 ఎన్నికలలో పార్టీ నుంచి గెలిచిన ఎన్.భాస్కర్‌రావు బిఆర్ఎస్‌లో చేరడంతో ..2018 ఎన్నికలలో బిసి సంఘ నాయకుడు ఆర్.క్రిష్ణయ్యను కాంగ్రెస్ మిర్యాలగూడెం నుంచి పోటీకి దింపి చేతులు కాల్చుకుంది. అప్పటి వరకు ఆయన ఎల్‌బి.నగర్ నుంచి టిడిపి ఎమ్మెల్యేగా కొనసాగారు. 2018 ఎన్నికల సమయంలో చివరి నిమిషంలో టిడిపి నుంచి కాంగ్రెస్‌కు మారి మిర్యాలగూడెం టికెట్ దక్కించుకున్నారు. నియోజకవర్గంలోని ఓటర్లందరికీ పరిచయమయ్యే సమయం కూడా ఆయనకు చిక్కలేదు. అంతేగాకుండా జిల్లా నాయకులు ఎవరు ఆ ఎన్నికను భుజాన వేసుకోలేదు. జానారెడ్డి నాగార్జునసాగర్ నుంచి ప్రాతినిధ్యం వహించినా ..మిర్యాలగూడెం నియోజకవర్గంపై ఆయనకు పట్టు ఉంటుంది. నియోజకవర్గాల పునర్విభజన ముందుకు దామరచర్ల మండలం నాగార్జునసాగర్‌లో ఉండేది. ఇక్కడ అత్యధికంగా ఉన్న గిరిజనుల ఓట్లు జానారెడ్డి చేతిలో ఉంటాయి. ఈ కారణంగానే మిర్యాలగూడ టికెట్ ఖరారు విషయంలో జానారెడ్డి మాట చెల్లుబాటు అవుతుంది. ఆర్.క్రిష్ణయ్యను ఒక విధంగా జానారెడ్డి తీసుకు వచ్చారన్న అభిప్రాయం కూడా ఉంది. మరి ఈసారి నియోజకవర్గంలో మూడు నాలుగేళ్లుగా కార్యక్రమాలు చేపట్టి ప్రజలలో పలుకుబడి పెంచుకున్న బిఎల్ఆర్‌కు టికెట్ ఇస్తారా..? లేదా తనయుడు రఘువీర్‌రెడ్డివైపు మొగ్గు చూపుతారా...? తన శిష్యుడు శంకర్‌నాయక్ వైపు నిలుస్తారా..? అన్న ప్రశ్నలు ఆసక్తి రేపుతున్నాయి.

### సిపిఎంతో పొత్తు కుదిరితే ఎలా..?

మిర్యాలగూడెం నియోజకవర్గం ఆవిర్భావం నుంచి ఇక్కడ అయితే కాంగ్రెస్ లేదంటే కమ్యూనిస్టులే గెలుస్తూ వస్తున్నారు. జాతీయస్థాయిలో ఏర్పాటైన ఇండియా కూటమిలో కాంగ్రెస్‌తో సిపిఎం కూటమి కలిసి నడుస్తోంది. తెలంగాణ ఎన్నికలలో కాంగ్రెస్, వామపక్షాలు మధ్య పొత్తు కుదిరితే సిపిఎం కోరుకునే స్థానాలలో మిర్యాలగూడెం కూడా ఒకటి. ఇక్కడి నుంచి మూడు పర్యాయాలు గెలిచిన జూలకంటి రంగారెడ్డి ఈసారి పోటీకి అన్ని ఏరాట్లు చేసుకుంటున్నారు. పొత్తు కుదిరే పక్షంలో దాదాపు ఈ స్థానాన్ని కాంగ్రెస్ సిపిఎంకు వదులుకోవలసిన పరిస్థితులే ఎక్కువగా ఉంటాయి. ఒకవైపు కాంగ్రెస్‌లో టికెట్ల పోటీ, మరోవైపు సిపిఎంతో పొత్తు, ఇంకోవైపు ఉదయ్‌పూర్ డిక్లరేషన్ మేరకు ప్రతి లోక్ సభ నియోజకవర్గం పరిధిలో రెండు అసెంబ్లీ స్థానాలను బీసీలకు కేటాయించాలనే నిబంధన. గత 2018 ఎన్నికలలో బిసీలకు ఇచ్చిన ఈ స్థానాన్ని బీసీలకే ఇవ్వాల్సిన అనివార్యత, ఈ పరిస్థితుల నేపథ్యంలో మిర్యాలగూడెం కాంగ్రెస్ రాజకీయాలు ఆసక్తిగొలుపుతున్నాయి.

---

# బిజెపి కసరత్తు

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు రాష్ట్రంలోని 11 నియోజకవర్గాల్లో గెలుపొందే అభ్యర్థుల పేర్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. పార్టీ బలంగా ఉన్న నియోజకవర్గాల్లో గట్టి పోటీనిచ్చే నేతలకు టికెట్లు ఖరారు చేసేందుకు పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ నిర్ణయించింది. ఒకే అభ్యర్థి ఉన్న స్థానాలను ముందుగా ప్రకటించనున్నారు. ఆ తరువాత మిగిలిన స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించేందుకు పార్టీ అధిష్టానం కసరత్తు చేస్తుంది. ధరఖాస్తుల పరిశీలన కొనసాగుతున్నందున ఈ నెల 20 నుండి 25లోపు కొంత మంది అభ్యర్థుల పేర్లు ప్రకటించే అవకాశం ఉన్నట్లు ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. అయితే మిగిలిన అభ్యర్థుల ఎంపికకు ఆయా నియోజకవర్గాల్లో నాయకుల బలం, కుల సమీకరణలు తదితర సర్వేల ఆధారంగా అక్టోబర్ మొదటి వారంలో ప్రకటించనున్నట్లు సమాచారం. సెంట్రల్ ఎన్నికల కమిటీ సభ్యులు టిక్కెట్ల ఖరారు చేసి రాష్ట్రంలో అధికారం చేపట్టాలనే పట్టుదల, దృడసంకల్పంతో కార్యాచరణ రూపొందించి పావులు కదుపుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర పార్టీ నాయకత్వం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే పనిలో నిమగ్నమైంది. ముఖ్యంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అర్హులందరికీ ఇవ్వాలని పూర్తి స్థాయిలో ఇళ్లు పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బిజెపి నాయకులు పోరు సాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని, నిరుద్యోగ సమస్య పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మొండిచెయ్యి చూపిందని బిజెపి రాష్ట్ర నాయకత్వం బిఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతుంది. నిరుద్యోగ సమస్య పరిష్కరించకపోగా నిరుద్యోగ భృతి ఇవ్వడంలో ప్రభుత్వం మొండి చేయి చూపిందని సీఎం కెసిఆర్ ఇందుకు సమాధానం చెప్పాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హైద్రాబాద్ ఇందిరా పార్కు వద్ద 24 గంటల పాటు ఉపవాస దీక్ష చేయగా పోలీసులు భగ్నం చేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్, బిఆర్ఎస్ నిరుద్యోగులకు చేసిందేమీ లేదని కిషన్‌రెడ్డి విమర్శిస్తూ ఆందోళన చేపట్టి నిరుద్యోగుల పక్షాన నిలబడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యపరిచే దిశగా బిజెపి నాయకులు కృషి చేసు ్తన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 17న కేంద్రం ఆధ్వర్యంలో హైద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని భారీ ఎత్తున జరిపేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఆయనతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను కూడా ఆహ్వానిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని ఎందుకు అధికారంగా నిర్వహించడం లేదని బిజెపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఈ విషయమై విమర్శించిన బిఆర్ఎస్ ఇప్పుడు వారు చేసే పనేమిటని ప్రశ్నిస్తున్నారు. సమైక్యతా దినోత్సవంగా జరపాలని బిఆర్ఎస్ నిర్ణయించడం తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని బిజెపి నాయకులు అంటున్నారు. ఈ క్రమంలోనే హైద్రాబాద్‌లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బిజెపి భారీ ఎత్తున జరిపేందుకు చర్యలు తీసుకుంటూ ఫోకస్ పెట్టింది. ఈ సారి దేశ రాజధానిలో సైతం తెలంగాణ విమోచన ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బిజెపి అధికారంలోకి వస్తే అధికారంగా నిర్వహిస్తుందనే విషయాన్ని ప్రజలకు తెలియపరిచేందుకు బిజెపి కార్యక్రమాలు చేపడుతుంది. ఈ విషయాన్ని రానున్న ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. ఇదిలా ఉండగా బిజెపి టికెట్ల ఖరారు ప్రక్రియను కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆశావహులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఎలాగైనా టికెట్లను సాధించి ఎన్నికల్లో పోటీ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పార్టీలో కీలక పదవుల్లో ఉన్న నేతలను ప్రసన్నం చేసుకుంటూ టికెట్లు ఇవ్వాలని కోరుతున్నారు. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులను ఢీకొట్టే సత్తా ఉన్న వారికి మాత్రమే టిక్కెట్లు కేటాయించే పనిలో కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యులు ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ముగిసిన అనంతరమే బిజెపి నాయకులు టికెట్ల ఖరారుపై దృష్టిసారించి ప్రకటించనున్నారు. ఆశావహులు మరి కొన్ని రోజులు వేచిచూడక తప్పదు.

---

# పెరగని గుండాల పీహెచ్‌సీ స్థాయి

మొదటి పేజీ తరువాయి

కనీసం పురిటి నొప్పులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తే అందుకు అనువైన వసతులు లేకపోవడంతో ఉన్న వైద్య సిబ్బంది వారికి వైద్య సేవలు అందించడానికి పడరాని పాట్లు పడుతున్నారన్న విమర్శలు లేకపోలేదు. కనీసం గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా న్యూట్రిషన్ ఫుడ్‌ను అందించడానికి సరఫరా చేసే కిట్స్ తీసుకోవాలంటే ఆలేరు సివిల్ ఆసుపత్రికి గర్భిణీ స్త్రీలు వెళ్ళాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వాస్తంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టిన ఆరోగ్య మహిళా సేవలో భాగంగా గుండాల పీహెచ్‌సీని ఎంపిక చేసి ఆరు నెలలు గడిచిపోతున్నా ఆశించిన స్థాయిలో పీహెచ్‌సీలో వసతులు లేకపోవడంతో అటు రోగులు, ఇటు వైద్యారోగ్యశాఖ సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏప్రిల్ నెలలో ప్రారంభించిన ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీసం గైనకాలజిస్ట్ వైద్యాధికారి లేకుండా ఎంబీబీఎస్ డాక్టర్లతో మాత్రమే వైద్యసేవలు నిర్వహిస్తున్నారు. కనీసం సాయంత్రం 4 దాటితే పీహెచ్‌సీకి తాళాలు పడుతుండడంతో అకస్మాత్తుగా గర్భిణీ స్త్రీలకు ఇబ్బందులు తలెత్తితే వైద్య సలహాలు అందించే నాథుడే కరువయ్యారు. గతంలో నిర్వహించే 24 గంటల వైద్య సేవలు సైతం ఈ పీహెచ్‌సీలో ఎత్తేశారు. ఫలితంగా సిబ్బంది సంఖ్య తగ్గడంతో ప్రజలకు మెరుగైన సేవలు అందడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వసతులు కరువై .. సేవలు బరువై .. పల్లె ప్రజానీకానికి ప్రజా ఆరోగ్యం సేవలు గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందని ద్రాక్షలా మారాయి. ఫలితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొనసాగే 24 గంటలు వైద్య సేవలు సైతం ఎత్తేయడంతో సాయంత్రం నాలుగు గంటలకే గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తాళాలు వేసుకోవాల్సిన దుస్థితి నెలకొన్నది. పురిటి నొప్పులతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్తే అక్కడ తాళం వేసి ఉంటుండంతో ఎక్కడ తల్లి నిండు ప్రాణాలను ముప్పు వస్తుందోనని బిక్కుబిక్కుమంటూ ఇతర ప్రాంతాలకు వైద్యసేవల నిమిత్తం తరలించక తప్పడం లేదు. ఇదిలా ఉంటే నేడు పల్లె ప్రజానీకం ప్రాణాలతో చెలగాటమాడుతున్న గుండెపోటు భయాందోళనలను తొలగించుకోవడానికి గుండాల పీహెచ్‌సీకి వెళ్తే అక్కడ కనీసం ఈసీజీ పరికరాలు సైతం లేవు. దీంతో స్థానిక ప్రజలు వైద్య సేవలు పొందడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదిలా ఉంటే మెరుగైన వైద్య సేవలు అందించాలనే బృహత్కర లక్ష్యంతో ప్రభుత్వం ప్రజా ఆరోగ్య సేవలను విస్తరిస్తుంది. ఆశయం ఎంతో మంచిదైప్పటికి అధికారుల అలసత్వంతో గుండాల మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తలరాతలు మారడం లేదు. ఏళ్ళు గడిచిపోతున్నా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఉద్యోగస్తుల ఖాళీలను భర్తీ చేయడానికి సంబంధిత అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని స్థానిక ప్రజాప్రతినిధులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే జిల్లాకే మారుమూల ప్రాంతమైన గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సేవలు అందిస్తూ ప్రజలు ఆదరాభిమానాలు అందుకునేది. ఇటువంటి పీహెచ్‌సీ గత దశాబ్ద కాలంగా పోస్టులన్ని ఖాళీగా ఉండడంతో ఇక్కడి పల్లె ప్రజానీకానికి వైద్య సేవలు అందని ద్రాక్షలా మారాయి. ఇదిలా ఉండగా ఈ పీహెచ్‌సీ పరిధిలో 8 సబ్ సెంటర్‌లు ఉండగా వాటి పరిధిలోని పోస్టులన్నీ ఖాళీగానే ఉన్నాయి. ఫలితంగా మొదటి ఏఎన్‌ఎం పోస్టులు ఖాళీగా ఉండడంతో రెండవ ఏఎన్‌ఎం సిబ్బందితోనే వైద్యాధికారులు విధులు కొనసాగించాల్సిన దుస్థితి నెలకొంది. దీనికి తోడు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 33 మంది సిబ్బంది విధులు నిర్వహించాల్సి ఉండగా 14 మంది సిబ్బందితోనే ప్రస్తుతం నెట్టుకొస్తున్నారు. అసలే సిబ్బంది ఖాళీలతో సతమతమవుతుంటే ఉన్న సిబ్బందిలో ఇద్దరిని డిప్యూటేషన్‌పై ఇతర ప్రాంతాల్లో సేవలు వినియోగించుకుంటున్నారు. కనీసం దవఖానాకి అత్యవసర సేవలు పొందడానికి వస్తే సాయంత్రం నాలుగు దాటితే ఈ పీహెచ్‌సీ తాళం పడుతుండడంతో బాధితులు ఎటు పాలుపోని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం ఒకవైపు పల్లె ప్రజానీకానికి మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య ఆరోగ్య శాఖను పూర్తిగా క్షేత్రస్థాయిలో విస్తరణ దిశగా అడుగులు వేస్తుంటే గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాత్రం సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతుంది. గతంలో ఉన్న 24 గంటలు వైద్యసేవలు వసతులు తొలగిపోవడంతో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయి. పురిటి నొప్పులతో స్థానిక వైద్య కేంద్రానికి వైద్య సేవలు నిమిత్తం వస్తే అందుకు సంబంధించిన సిబ్బంది లేకపోవడంతో పుట్టడి కష్టాలతో సుదూర ప్రాంతమైన జనగామ, తిరుమలగిరి, హనుమకొండ, భువనగిరి, హైద్రాబాద్ వంటి ప్రాంతాలకు ప్రైవేటు వాహనాలను పెట్టుకుని వెళ్ళి వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకుని వైద్య సేవలు పొందుతున్న సంఘటన ఈ ప్రాంతంలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సేవలను విస్తరిస్తున్నారే తప్ప గ్రామీణ ప్రాంతంలోని పల్లె ప్రజానీకానికి మెరుగైన వైద్య సేవలు అందించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలసేవలను విస్తరించే దిశగా ప్రయత్నాలు జరగకపోతుండడంతో ఈ ప్రాంతంలోని పేద ప్రజలు వైద్య సేవలు పొందడానికి జేబులను ఖాళీ చేసుకోవాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇటీవల రాష్ట్ర వైద్యాధిక శాఖ మంత్రి యాదగిరిగుట్టకు వచ్చిన సందర్భంలో స్థానిక ఎంపీపీ, జిల్లా కో.ఆప్షన్ సభ్యులు, ఎమ్మెల్యే సహకారంతో గుండాల ప్రాథమిక ఆరోగ్య సేవలను విస్తరించాలని విన్నవించుకున్నారు. దీనిపై మంత్రి సైతం సానుకూలంగా స్పందించిన స్థానిక వైద్య ఆరోగ్య కేంద్రంలో అందే వైద్య సేవలు విస్తరణ దిశగా అడుగులు పడ్డట్లు కనిపిస్తా లేదు. ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులు భార్తీ చేయడానికి సంబంధించిన అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోవడమే కాకుండా డిప్యూటేషన్‌పై ఇతర ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న సిబ్బందిని సైతం తిరిగి రిలీవ్ చేయడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పురిటి నొప్పులతో వచ్చే తల్లులకు మాత్రం పుట్టడి కష్టాలు మాత్రం తీరడం లేదు. కనీసం సాధారణ కాన్పుల నిమిత్తం ఈ పీహెచ్‌సీకి వస్తే వారికి సేవలందించడానికి కనీసం స్వీపర్ లేకపోవడంతో పాటు కాన్పులు చేసే గదిని సైతం శుభ్రం చేయలేని దుస్థితి దాపురించింది. వాస్తవంగా గుండాల మండలంలో సుమారుగా 31 వేల జనాభా కలిగి ఉన్నది. ఈ ప్రాంతంలోని పేద ప్రజలు మెరుగైన వైద్య సేవలు పొందాలంటే 60 కిలోమీటర్లు దూరం దాటి వెళ్ళితే తప్ప అందని దుస్థితి నెలకొన్న గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రూపురేఖలు మాత్రం మారడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సేవలు బరువై, వసతులు కరువై పల్లె ప్రజానీకం వైద్య సేవలు పొందడానికి మెరుగైన వైద్యసేవలను విస్తరించే దిశగా ప్రభుత్వం గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రస్తుతం ఉన్న స్థాయి నుండి సివిల్ ఆసుపత్రిగా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం - ఉత్తమ్‌పద్మావతి

*గరిడేపల్లి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*

మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామశివారులో జరిగిన ప్రమాదంలో చనిపోయిన బిల్ల మనీషా కుటుంబాన్ని గురువారం మాజీ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్‌పద్మావతి పరామర్శించారు. ఈసందర్భంగా మనీషా భర్త సైదులుతో పాటు కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరో స ఇచ్చారు. నాలుగురోజుల క్రితం కల్మల్‌చెర్వు గ్రామ శివారులో ట్రాక్టర్ పల్టీ కొట్టటంతో బిల్ల మనీషాతో పాటు మరో మహిళ చంద్రమ్మ మరణించారు. ప్రమాదం జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాయపడిన మహిళల విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మనీషా చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో కల్మల్‌చెర్వు గ్రామ సర్పంచు మూలగుండ్ల విజయసీతారాంరెడ్డి, గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మీసాల యోహాన్, మండ ల కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసెడెంట్ మూలగుండ్ల సీత రాంరెడ్డి, మాజీ జడ్‌పిటిసి బచ్చలకూరి మట్టయ్య, మాజీ ఎంపిటిసి గుండ్ల సత్యనారాయణరెడ్డి, మాజీ అధ్యక్షులు గుండ్ల ఆదిరెడ్డి, మండల యూత్



కాంగ్రెస్ అధ్యక్షులు బచ్చలకూరి కృష్ణ, వార్డు సభ్యులు గుండ్ల అనిల్‌రెడ్డి, అమరవరపు నగేష్, నాయకులు గుండ్రెడ్డి వెంకటరెడ్డి, సీతారాంరెడ్డి, యాతం గోవిందు, అమరవరపు మంగయ్య, బొల్లగాని సైదులు, వీసాల లక్ష్మి నారాయణ, చప్పిడి రాంబాబు, ఆనందరావు, వినోద్,రఘు , నాగయ్య, పాపాయ్య, రాంబాబు, సైదులు, రాజు, సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి కృషి చేస్తా: గోనే వివేకరావు

*పెద్దవూర, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

గ్రామాభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని వైస్ ఎంపిపి గోనే వివేక రావు అన్నారు. గురువారం మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామంలో పశువుల వైదా ్యనికి అనుకూలంగా ఉండే విధంగా గ్రామంలో తన సొంత ఖర్చులతో రూ.15వేలు పెట్టి ట్రేవిస్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ జి.వెంకటేశం, నల్లగొండ పశుగణాభివృద్ధి సంస్థ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, వైద్యాధికారులు పి.చంద్రబాబు, సాయికార్తీక్, సర్పంచ్ నరాల కొండయ్య, అనుముల క్లస్టర్ సూపర్‌వైజర్ నడ్డి బాలరాజు యాదవ్, గోపాల్ మిత్రులు శ్రీనాథ్, గాలి లింగారెడ్డి పాల్గొన్నారు.

# కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

*బీబీనగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి చేపట్టిన దీక్షను భగ్నం చేయడంను నిరసిస్తూ గురువారం బజిఎపి ఆధ్వర్యంలో సిఎం కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం అవలంభిస్తున్న నిరంకుశ పాలన తీవ్రంగా ఖండించారు. రానున న్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, మండల నాయకులు సుదర్శన్, పరంకుశం, ప్రభాకర్, ఉప్పలాచారి, రవి, సాయి, వినోద్, తిరుమణి మల్లేశం, దాసమోని వెంకటేశం, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, కాటం మైశయ్య, బాలు తదితరులున్నారు.

# అంగన్‌వాడీ సమస్యలపై ఐసీడీఎస్ కార్యాలయం ముట్టడి


*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 14:*



అంగన్‌వాడీ సమస్యలపై నాల్గవ రోజు సమ్మె చేస్తున్న టీచర్లు, అయాలు సమస్యలు పరిష్కరించాలని ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టును బుధ వారం ముట్టడించి గేట్లకు తాళాలు వేసి కార్యాలయం ముందు ధర్నా నిర్వ హించారు. ఈసందర్భంగా సీఐ టీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు, అంగన్‌వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మనెమ్మ మాట్లాడుతూ టీచర్లు, అయాలు సమస్యలు పరిష్క రించాలని శాంతియుతంగా సమ్మె చేస్తుంటే ఐసీడీఎస్ అధికారులు, సూపర్ వైజర్లు ఇండైరెక్ట్‌గా బెదిరిస్తూ దుర్మార్గంగా ఎవరూ లేని సమయంలో సెంటర్‌లపై దాడి చేస్తూ తాళాలు పగలకొడుతున్నారని దీనిని నిరసిస్తూ ఐసీ డీఎస్ కార్యాలయాన్ని ముట్టడించి తాళాలు వేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా అంగన్‌వాడీ టీచర్లు, అయాలను ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించి కనీస వేతనం 26వేలు అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యాప్‌లను, బీఎల్‌వోల డ్యూటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టీచర్లు, అయాలు చేస్తున్న న్యాయమైన సమ్మెకు బుసిరెడ్డి పౌండేషన్ అధ్వర్యంలో బుసిరెడ్డి పాండురంగా రెడ్డి సహాకారంతో సమ్మె చేస్తున్న 300 మంది టీచర్లు, అయాలకు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యాక్షురాలు కారంపూడి ధనమ్మ, పొదిల వెంకన్న, ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు నాయకులు సుగుణమ్మ, యాదమ్మ, అచ్చమ్మ, ఫర్విన్, ఎల్లమ్మ, శారద, నీల, దేవి, ప్రేమలత, వెంకటమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే దళిత బంధు కేటాయించాలి

*బీబీనగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి ప్రభుత్వ సంక్షేమ పథకం దళిత బంధు కేటాయించపులో అర్హులైన వారినే లబ్దిదారులుగా ఎంపిక చేయాలని ఆ గ్రామ దళితుల ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ పథకంలో ఇప్పటి వరకు ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందని వారిని గుర్తించి వారికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిగల్ల కృష్ణ, బండారి రాము, రాంపల్లి నర్సింగ్, మంద కిరణ్, చిన్నగల్ల బాబు, మంద నందు, రాము, శివ, సాయి, లింగం, బాలు తదితరులున్నారు.

# అభివృద్ధికి అకర్షితులై పార్టీలో చేరిక : ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 14:*

ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి అకర్షితులై బీఅర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుర్రం పోడు మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన పలువురు ముస్లీం మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీని వీడి బీఅర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల జీవితంలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో సీఎం కేసీఅర్ ఏర్పాటు చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే మీలాంటి నాయకత్వానికి మేమందరం



అండగా ఉంటామంటూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజయ్, పొదిళ శ్రీనివాస్, సలీం, మాతంగి కాశయ్య, ఇటుకల శివ, రసూల్, జహర్, రహీం తదితరులు పాల్గొన్నారు.

# మట్టితోనైన గుంతలను పూడ్చాలి

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 14:*



హాలియా మున్సిపాలిటీలోని 6వ వార్డులో కురిసిన వర్షానికి రోడ్లు మొత్తం నీటిమయ్యామయ్యాయని స్థాణిక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని గుంతలను కనీసం మట్టితోనైనా పూడ్చాలని వార్డు కౌన్సిలర్ గౌని సుధారాణిరాజారమేష్‌యాదవ్ కోరారు. గురువారం కురిసన వర్షంతో ప్రాంతానికి వెళ్లి పరిశీలించి స్థానిక మున్సిపాల్ అధికారులకు తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మించాలని, లేకపోతే కనీసం మట్టితోనైనా రోడ్లను వేయాలని మున్సిపాలిటీ కమీషనర్‌ను కోరారు.

# కాంగ్రెస్ విజయభేరి సభను జయప్రదం చేయండి : పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్

*బీబీనగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*



రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ నెల 17న నిర్వహించతలపెట్టిన కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంత చేయాలని కోరుతూ గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ హైద్రాబాద్ గడ్డపై తొలి సారిగా 10 లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభకు కాంగ్రెస్ అగ్ర నాయకులు పాల్గొనంటున్నందున అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి సుమారు 3 లక్షల మంది తరలి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# కాకతీయ నంది అవార్డుకు ఎంపికైన సామాజిక కార్యకర్త కంబాల శివలీల

*గుర్రంపోడ్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :*



కనగల్లు మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపి వైద్యురాలు సామాజిక కార్యకర్త జనయేత్రి ఫౌండేషన్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల కాకతీయ నంది పురస్కారానికి ఎంపికైనట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 17వ తేది ఆదివారం కన్నతల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్లులో నిర్వహించబోయే కాకతీయ నంది అవార్డుల ప్రధానోత్సవంలో ఈ అవార్డును అందుకోనున్నట్లు తెలియజేశారు. కరోనా సమయంలో వివిధ రకాల సామాజిక సేవలను నిర్వహించినందుకు గాను కంబాల శివలీల డాక్టర్ అబ్దుల్ కలాం అవార్డు, సర్దార్ వల్లభాయ్ పటేల్ అవార్డు, ఉత్తమ ఆర్ఎంపి వైద్యురాలుగా పుడమి రత్న అవార్డు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అవార్డు, మహాత్మాజ్యోతిబా పూలే అవార్డు, ఉత్తమ మహిళా అవార్డులు లభించాయి. తాను చేసిన సామాజిక సేవలను గుర్తించి కాకతీయ నంది అవార్డును ప్రధానం చేస్తున్న కన్నతల్లి ఫౌండేషన్ సంస్థకు కంబాల శివలీల ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## వినాయక మండపాలను అనుమతి తప్పనిసరి

మునగాల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల వ్యాప్తంగా ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేయనున్న వినాయక మండపాలకు పోలీస్ శాఖ నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ లోకేష్ తెలిపారు. పోలీస్, విద్యుత్‌శాఖ అధికారులు అనుమతి తీసుకున్న తరువాతనే మండపాలను ఏర్పాటు చేసుకోవాలని, వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు నిబంధనల మేరకు నడుచుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలో భాగమే చంద్రబాబు అరెస్టు

మునగాల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలో భాగంగానే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అరెస్టు చేశారని సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని ఆంధ్రప్రదేశ్ సిఐడి అధికారులు అకస్మాత్తుగా అరెస్టు చేయడం పలు ప్రశ్నలను రేకెత్తిస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడడం దారుణ మన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి దీర్ఘకాలంగా ముఖ్యమంత్రిగా పనిచేసిన మంచి అనుభవం ఉన్న చంద్రబాబును అకస్మాత్తుగా ఎందుకు అరెస్టు చేయాల్సి వచ్చిందో ప్రజలకు తెలియాల్సి ఉందన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అకస్మాత్తుగా ఎలా అరెస్టు చేస్తారని ఆయన ప్రశ్నించారు. అరెస్టులతో ఆయన ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని, చంద్రబాబు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసులో అవినీతి జరగలేదని ఆ సంస్థ ఎండి ప్రకటించారని, ప్రజల ఆశీస్సులతో బయటకు వస్తారని ఆయన ఆకాంక్షించారు.

## సంపద వనాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

మునగాల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సంపద వనాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ సిహెచ్. ప్రియాంక గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులను వారంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మునగాల మండల కేంద్రంలో 34 ఎకరాల్లో సంపద వనాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ నెలాఖరులోగా యుద్ధప్రాతిపదికన సంపద వనాలను పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మునగాల, నారాయణగూడెం, కృష్ణానగర్ గ్రామాల సర్పంచ్‌లు చింతకాయల ఉపేందర్, గోపిరెడ్డి వెంకటరెడ్డి, లింగారెడ్డి, ఆర్ఐ రాధారెడ్డి, ఫారెస్ట్, పంచాయితీరాజ్, ఎన్నెస్పీ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గాంధీ మరణం కుటుంబానికి తీరని లోటు: మల్లెబోయిన అంజి

అనంతగిరి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

పాలపాటి గాంధీ మరణం వారి కుటుంబానికి తీరని లోటని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మల్లెబోయిన అంజియాదవ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన పాలపాటి గాంధీ పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దహన ఖర్చుల నిమిత్తం తక్షణ సాయంగా రూ. 5 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలపాటి గాంధీ తన బాల్యమిత్రుడని, తనతో పాటు 10వ తరగతి వరకు కలిసి చదువుకున్నాడన్నారు. ఆయన మరణం వారి కుటుంబానికి తీరని లోటన్నారు. గాంధీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంఘం నాయకులు కతిమాల వెంకన్న తదితరులు ఉన్నారు.



## ఓటర్ అవగాహన సెంటర్ ఏర్పాటు

అనంతగిరి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



మండల కేంద్రమైన అనంతగిరి ప్రధాన రహదారి కూడలిలో కోదాడ ఆర్డీవో ఆదేశాల మేరకు ఓటర్ అవగాహన సెంటర్(హెల్ప్‌డెస్క్)ను ఏర్పాటు చేశారు. నూతన ఓటర్ల నమోదు తప్పులను సరి చేయడం కోసం సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, ఎస్ఐ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే

నడిగూడెం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన గ్రామపంచాయితీ విశ్రాంత ఉద్యోగి దున్నా లింగయ్య మృతి చెందడంతో కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి సంతాపం తెలిపారు. గురువారం లింగయ్య పార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అదే విధంగా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుండు మహేందర్ రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో పద్మావతిరెడ్డి ఆయనను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పందిరి వెంకటరెడ్డి, ఏపూరి సుధీర్, దున్నా శ్రీనివాస్, పల్లపు శ్రీను, ప్రతాప్‌రెడ్డి, శ్రీరాముల వెంకన్న, కత్తి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతి ఇవ్వాలని వినతి

నడిగూడెం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ గురువారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు విన్నవించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి తక్షణమే రూ. 3 వేలు నిరుద్యోగ భృతి కల్పించాలన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఖాళీగా ఉన్న 20 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ఎల్లయ్య, రాంబాబు, వెంకట్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.


## భాదిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిపి కవితా రాధారెడ్డి

కోదాడ రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన పాముల వెంకటనారాయణ చిన్న కుమారుడు, ఏడాది వయస్సు గల పాముల బిట్టు ప్రమాదవశాత్తు ఇంట్లో వేడి నీళ్ల కోసం పెట్టుకున్న హీటర్ షాక్ తగిలి మృతి చెందడంతో విషయాన్ని తెలుసుకున్న ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి గ్రామంలోని వెంకట నారాయణ నివాసానికి వెళ్లి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న వయస్సులో అభం శుభం తెలియని పసివాడు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడం తనను తీవ్రంగా కలచివేస్తుందని, బిడ్డను కోల్పోయిన తల్లిదండ్రులను ఓదార్చలేమన్నారు. ఆమె వెంట మండల యూత్ అధ్యక్షుడు అన్నెం వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ అన్నెం బుచ్చమ్మ వెంకట్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు అన్నెం పెద్ద అంజిరెడ్డి, రమేష్, రామయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## మట్టి విగ్రహాలను పరిశీలించిన గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు

కోదాడ టౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



గణేష్ ఉత్సవ కమిటీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం శ్రీనివాసనగర్‌లోని మట్టి విగ్రహాల తయారీ కేంద్రంలోని మట్టి వినాయక విగ్రహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి అధ్యక్షుడు యాదా రమేష్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడంలో పట్టణ ప్రజలు ఎల్లప్పుడూ ముందుంటారన్నారు. ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు కొమంగిరి రంగారావు, అంబడికర్ర శ్రీనివాసరావు, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, బిజెపి పట్టణ అధ్యక్షుడు సాతులూరి హనుమంతరావు, కొండ్లే రవికుమార్, దుగ్గి వెంకటేష్, పెనుగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సభను విజయవంతం చేయాలి

నడిగూడెం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

హైద్రాబాద్‌లో ఈ నెల 17న జరిగే విజయభేరి సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సోనియా గాంధీ ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. కాం గ్రెస్ హయాం లోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి సాధించిందన్నారు. సోనియా గాంధీ కృషి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రం లో విద్యార్థులు, నిరుద్యోగులకు నిరాశే మిగిలిందన్నారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. విజయభేరి సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సిరెడ్డి, సోమయ్య, గోవర్ధన్, నాగరాజు, గోపి, లింగరాజు, హుస్సేన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై అధిక భారాలు మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

మునగాల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపైన అనేక భారాలు మోపుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ పేద, మధ్యతరగతి ప్రజలను నట్టేట ముంచుతున్నాయని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ విమర్శించారు. గురువారం మండల కేంద్ర ంలో ప్రజా సంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో రోజు రోజుకు నిరుద్యోగం సమస్య పెరుగుతుందని, యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫికేషన్ ఇవ్వకుండా యువతను మతం మత్తులోకి లాగుతున్నారన్నారు. దేశంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగాలు ఖాళీ ఉన్నా ఉద్యోగాలు భర్తీ చేయడంలో కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారన్నారు. వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్‌లు వేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జమ్మి ఎల్లయ్య ఉన్నారు.



## వినాయక విగ్రహ మండప ఏర్పాట్లకు అనుమతి తప్పని సరి

చందంపేట,14సెప్టెంబర్,(ప్రభాతవార్త):

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మండలంలో, గ్రామాలలో పందిళ్ళు, మండపాలు ఏర్పటు చేసుకునే నిర్వాహకులు తప్పని సరిగా అనుమతి తీసుకోవాలని చందంపేట ఎస్ఐ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండపస్తుగా ఆన్‌లైన్‌లో అప్లై చేసి పోలీస్ అనుమతి పొందాలని , నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. ఫైర్ విద్యుత్ అనుమతి తీసుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నిమజ్జన ఊరేగింపులో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ,నియమాలు పాటించాలని ఆయన ఉత్సవ కమిటి మెంబర్లకు విజ్ఞప్తి చేశారు,

## విద్యుద్ఘాతంతో ఆవు మృతి

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త



మేత మేయడానికి వెళ్ళా విద్యుద్ఘాతంతో పాడి ఆవు మృతి చెందిన ఘటన చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామ శివారులోని ఓ వ్యవసాయ క్షేత్రంలో గురువారం చోటుచేసుకుంది. ఉరుమడ్ల గ్రామ శివారులో తెలం గాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి చెందిన వ్యవసాయ క్షేత్రంలో పాడి ఆవును అక్కడ ఉన్న సిబ్బంది మేత మేసేందుకు వదిలారు. మేత మేస్తూ ఆ ప్రాంతంలో ఉన్న విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు ఆవు కాళ్లకు తగలడంతో విద్యుద్ఘాతానికి గురైన ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన పాడి ఆవు విలువం సుమారు రూ. 75 వేల వరకు ఉంటుందని తెలిపారు.

## అన్నంపట్ల గ్రామానికి రాష్ట్ర స్థాయి అవార్డు

బీబీనగర్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త



బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామంలో చేపట్టిన జాతీయ స్థాయి స్వచ్ఛా సర్వేక్షన్ పనులను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పంచాయతీ అవార్డుకు ఎంపికైంది. ఆ అవార్డు కింద మెమెంటోతో పాటు రూ.10 లక్షలను అందజేశారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన కార్య క్రమంలో పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియాల చేతుల మీదుగా సర్పంచు బొక్క వసుమతి జైపాల్‌రెడ్డి అందుకున్నారు. కాగా గ్రామానికి ఉత్తమ అవార్డుకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామాభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి, పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో డీఆర్‌డిఒ పిడి నాగిరెడ్డి, జెడ్పీ సిఇఒ కృష్ణారెడ్డి, డిపిఒ సునంద, ఎంపిడిఒ శ్రీవాణి, పంచాయతీ కార్యదర్శి బాలలక్ష్మి తదితరులున్నారు.

## రైతులకు ఎరువులు అందుబాటులో....

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త

మండలంలోని పిఏసిఎస్ నార్కట్‌పల్లి, యల్లారెడ్డిగూడెం, ఏఆర్ఎస్‌కె నార్కట్‌పల్లి, బ్రాహ్మణవెల్లెంల మరియు ఎరువుల దుకాణాలలో యూరియా అందుబాటులో ఉందని, రైతులు తమకు దగ్గరలో ఉన్న ప్రాంతాలలో యురియాను కొనుగోలు చేసుకుని వరా మాగానులు, ప్రత్తి పంటలు మరియు వివిధ తోటలలో పైపాటుగా వాడుకోగలరని వ్యవసాయ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## చౌటుప్పల్ గురుకులంలో ఘనంగా హిందీ దివాస్ వేడుకలు

చౌటుప్పల్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో గురువారం హిందీ దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హింధీ భాషా ప్రాముఖ్యత గురించి పలు కార్యక్రమాలను నిర్వహించారు. వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. జాతీయ భాష అయిన హిందీని నేర్చుకోవడం అవసరమని ప్రిన్సిపల్ సరోజమ్మ తెలిపారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## నల్లగొండ నియోజకవర్గం బిసిలకు త్యాగం చేస్తానని మాట తప్పిన వెంకటరెడ్డి

- కోమటిరెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేసిన బిసి విద్యార్థిసంఘం
- నల్లగొండలో కోమటిరెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

నల్లగొండటౌన్ సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త



భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ నియోజకవర్గం నుండి నాలుగు పర్యాయాలు గెలిచి తదనంతరం ఓడి పోయిన క్రమంలోభువనగిరి పార్లమెంట్ స్థానానికి పోటీ చేసి గెలిచి మళ్లీ నల్లగొండ నియోజకవర్గం తన సామంతరాజ్య ంగా, ఈయన కట్టిన కోట బురుజులా మాట్లాడుతున్నారని బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన గౌడ్ హెచ్చరించారు. నల్లగొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరపున బిఫామ్ బిసిలకు త్యాగం చేస్తానని చెప్పి మాట మార్చిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గురువారం పట్టణంలోని గడియారం చౌరస్తలో ఆయన దిష్టిబొమ్మను బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జనార్ధన్‌గౌడ్ మాట్లా డుతూ రాహుల్‌గాంధీ డైరెక్షన్‌లో ఉదయ్ పూర్ డిక్లరేషన్ ప్రకారం నల్లగొండ పార్లమెంట్ పరిధిలో నల్లగొండ నియోజకవర్గం బిసిలకు త్యాగం చేస్తానని మాట తప్పి నేనే 50వేల మెజార్టీతో గెలవబోతున్నానని ప్రగల్బాలు పల కడం బిసిల పట్ల కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ నల్లగొండ జిల్లాలో బిసిలను అణచివేసిన చరిత్రే కానీ ఎదగనిచ్చిన చరిత్ర ఎక్కడా లేదనా న్నారు. నకిరెకల్ లాంటి ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంలో అనేక మందికి కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ ఇప్పిస్తానని కోట్ల రూపా యలు దండుకున్న రాజకీయ దుర్మార్గుడు ఈయన గారన్నారు. గాలి మాటలు మాట్లాడకుండా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ తరుపున బిఫామ్‌ను బిసిలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కారింగు నరేష్‌గౌడ్, మండల యాదగిరి యాదవ్, ఉపేందర్ యాదవ్, కొంపెల్లి రామన్నగౌడ్, లక్ష్మణ్ యాదవ్, మహేష్‌కుమార్, వృద్ధి, శేఖర్, సాయికుమార్, విగ్నేష్‌గౌడ్, చింటు, రమేష్‌యాదవ్, లింగ స్వామి, సాయి, రమేష్, చాకలి అంజి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త



తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని గార్లబాయిగూడెంనకు చెందిన 100 కుటుంబాలు బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే చిరుమర్తి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడు తుందని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై నియోజకవర్గంలో పెద్దఎత్తున బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. బిఆర్ఎస్‌లో చేరినవారికి సము చిత గౌరవం, స్థానం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, గార్లబాయిగూడెం సర్పంచి బోడ సరితాయాదగిరి, గ్రామశాఖ అధ్యక్షులు వంగూరి సైదులుయాదవ్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగోని రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పార్టీలో చేరినవారిలో పర్వతం వెంకన్న, పరమేష్, లింగస్వామి, వానరాశి నర్సింహా, శిరీపాల అంజయ్య,పురం కోటేష్, వంగూరి జానయ్య, గటిగోర్ల వెంకన్న, తెలు సైదులు, రమేష్ గట్టిగోర్ల ఐలయ్య తదితరులు ఉన్నారు.

## డిండికి విచ్చేసిన మాజీమంత్రి ఈటెల

ఘనంగా లాలూనాయక్ జన్మదిన వేడుకలు

డిండి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త



బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు కేతావత్ లాలూనాయక్ జన్మదిన వేడుకలను బుధవారం డిండి మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్, మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి లాలూనాయక్‌తో కేక్ కట్ చేయించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. వారికి ఈటెల పార్టీ కండువాలను కప్పి సాదారంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ దేవరకొండ కన్వీనర్ ఎ.టి.కృష్ణ, ఎలకుర్తి జైపాల్, ఎలకుర్తి రమేష్, నల్లగస్తుల వెంకటయ్య, డిండి ఎంపిటిసి ఎ.టి.రాధికాకృష్ణ, సింకారు సైదా, వావిళ్ల అంజియాదవ్ గాయాల రాఘవ,సాయిగౌడ్,శ్రీను,జింఖా,పగళ్ల సాగర్, సంతోష్, కాసుల ద్రోణాచారి, పులిజాల రమేష్, గణేష్, అంజి, అజ్జు, పాండు, ఇట్టె రాఘవ పాల్గొన్నారు.

## అంగన్వాడి నిరవధిక సమ్మెకు ధర్మసమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు

- రాష్ట్ర నాయకులు రసాల వినోద్‌కుమార్

మునుగోడు సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త



మునుగోడు మండలకేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగ న్వాడి టీచర్ ్, ఆయా కార్యకర్తలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు గురువారం ధర్మసమాజ్ పార్టీ నాయకులు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ధర్మసమాజ్ రాష్ట్ర పార్టీ నాయకులు రసాల వినోద్‌యాదవ్ మాట్లా డుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమాలలో అంగన్వాడీల హస్తం లేకుండా ప్రభుత్వ పథకాలు, గర్భిణీ స్త్రీలకు పోషకాహారాలు, పిల్లల సంరక్షణ, సూచనలు తెలియజేస్తూ అంగన్వాడీల ప్రాధాన్యత చాలా గొప్ప దన్నారు. రాష్ట్ర నాయకులు సంజీవ మహారాజ్ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేని ఎడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాసమల్ల కృష్ణ యాద వ్, బొజ్జ అంజి మహారాజ్, డోలు దెబ్బ నాయకులు మల్లా యాదయ్య, లింగస్వామి, మధుకర్, అంగన్వాడి కార్యకర్తలు అన్నపూర్ణ, కేదారేశ్వరి, పారిజాత, సంతోష, సునిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకునికి సన్మానం

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త



గత 30-40 ఏళ్ళనుండి నార్కట్‌పల్లి మండల బిజెపి నాయకుడు డా॥పాల్వాయి భాస్కర్‌రావు పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషి అనిర్వచనీయమని మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. గురువారం నకిరేకల్‌లో జరిగిన బిజెపి నియోజకవర్గ సమావేశంలో జిల్లా బిజెపి సీనియర్ సిటిజెన్ సెల్ కన్వీనర్ డా॥పాలువాయి భాస్కర్ రావు వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి మాట్లాడారు. చాలా ఏళ్ళుగా తను భాస్కర్‌రావు చేస్తున్న సేవలను చూస్తున్నానని, సాధారణ కార్యకర్త నుండి జిల్లా కన్వీనర్ వరకు ఆయన ప్రయాణం ఎన్నో ఒడిదుడుకులతో కూడినదని అన్నారు. సన్మానించిన వారిలో మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, శేషూరి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో ఆరోగ్య సేవలపై అధ్యయనం

దేవరకొండ,14సెప్టెంబర్,(ప్రభాతవార్త):
ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య సేవలు, అమలు తీరును పరిశీలించేందుకు కౌన్సిల్ ఫర్ సోషల్ డెవలప్మెంట్ అధ్యయన బృందం సభ్యులు గురువారం దేవరకొండ, ముదిగొండ, నేరేడుగొమ్ము గిరిజన ఆశ్రమ పాఠ శాలలను సందర్శించారు.ఆయా పాఠశాలల్లో బృందం సభ్యులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుంకరి సత్యం,పరిశోధకులు సుందర్ రాజు,శ్రీనివాస్‌రెడ్డి తదితరులు విద్యార్థులకు కల్పించిన ఆర్యోగ వసతులు ,సౌకర్యాలపై ఆరా తీశారు.విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆర్యోగ పరీక్షలు, తగిన సలహాలు ,వైద్యం అందుతుందా అనే విషయంపై జిల్లాలోని ఆశ్రమ పాఠశాలను సందర్శిస్తున్నట్లు వారు తెలిపారు.నివేదికను ప్రభుత్వానికి సమర్పించ నున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ బాలుర ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమ,వార్డెన్ పరంజ్యోతి, బాలికల



ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ, వార్డెన్ ఝాన్సీరాణి, ముదిగొండ బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,వార్డెన్ వేద్రాద్రి, నేరేడు గొమ్ము బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వార్డెన్ లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

## మంత్రి కెటిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,14సెప్టెంబర్,(ప్రభాతవార్త):



ఇటీవల విదేశీ పర్యట ముగించుకుని హైదరాబాద్ వచ్చిన మంత్రి కెటిఆర్‌ను దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ గురువారం ప్రగతి భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.తనను దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా మంత్రి కెటిఆర్‌కు రవీంద్రకుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## వచ్చే ఎన్నికల్లో బిఎస్పీని గెలిపించండి

**...ఎర్ర కృష్ణ జాంబవ్**

చింతపల్లి,14సెప్టెంబర్,(ప్రభాతవార్త):



పల్లెపల్లెకు బిఎస్పీ,ప్రగతిభవన్‌కు ఆర్ఎస్పీ యాత్ర లో భాగంగా 3వరోజు యాత్ర మండల అధ్యక్షుడు ముదిగొండ మొగులయ్య ఆధ్వర్యంలో బిఎస్పీ పార్టీ నాయకులు గురువారం చింతపల్లి మండలంలోని నెల్వలపల్లి, తిర్గాలపురం గ్రామాలలో పర్యటించారు. కార్యక్రమానికి బిఎస్పీ దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్ర కృష్ణ, అధ్యక్షులు రమేష్ నాయక్ ముఖ్య అతిథిలుగా హాజరై గ్రామాలలో పర్యటిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా పార్టీలు తరతరాలుగా ప్రజలను మోసం చేస్తున్నాయని , వచ్చే ఎన్నికలలో వారికి బుద్ధి చెప్పాలని,బిఎస్పీ పార్టీని ఆదరించాలన్నారు.పార్టీ గెలుపుకు అందరూ సహకరించాలని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి లేక కనీస వసతులు కూడా లేకుండా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పట్టించుకునే నాధుడు కరువయ్యారని, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించడం లేదని అన్నారు. ప్రజలు ఇప్పటికైనా మేల్కొని బిజెపి , కాంగ్రెస్ , బిఆర్ఎస్ పార్టీలను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రానికి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను సిఎంను చేస్తే మన బతుకులు మారుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ప్రకాష్, స్వేరో నాయకులు మంగు నాయక్, అర్జున్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్లపై దాడులు ఆపండి

**...పల్లా దేవేందర్‌రెడ్డి**

చింతపల్లి,14సెప్టెంబర్,(ప్రభాతవార్త):



అంగన్వాడీ సెంటర్లపై దాడులు చేస్తూ తాళాలు పగులగొడుతున్న అధికారులు తక్షణమే ఈ దాడులు ఆపాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అంగన్వాడీల 4వరోజు సమ్మెల్యే భాగంగా ఐసిడిఎస్ కార్యాలయ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 4రోజులుగా ఏఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు సమ్మె చేస్తుం డగా, ప్రభుత్వం చర్చలు జరుపకుండా స్థానిక ప్రజా ప్రతినిధులతో వత్తిడి తెస్తున్నారని ఆరోపించారు.గత 48 ఏండ్లుగా చాలిచాలని వేతనాలతో పని చేస్తున్నారని అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం 26వేలు, రిటైర్మెంటు బెనిఫిట్స్ 10లక్షలు, హెల్త్ కార్డులు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని , పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ సిఐటియు నాయకులు చంద్రమౌళి, ఏఐటియుసి అంగన్వాడీ ఉపాధ్యక్షులు శాంతకుమారి, రమాదేవి, సరిత, అంజలి, యాదమ్మ, రమణ, స్వరాజ్యం,వీణ ,వెంకటమ్మ, పద్మ, బక్కమ్మ, విజయ, శోభ, విఘ్నేశ్వరి, జయమ్మ,రజిత , సులోచన ,తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి నిరుద్యోగ దీక్షకు భగ్నం చేయడాన్ని నిరసిస్తూ బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం సిఎం కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సూరపల్లి శివాజీ, వంగరి రఘు, దాసోజు వెంకటాచారి, చికిలమెట్ల వెంకటేశం, బండమీది కిరణ్, గూడూరు ఇంద్రసేనారెడ్డి, బూస శ్రీను, జంగయ్య, రాజు, శ్రీకాంత్, మంజునాథరెడ్డి, లక్ష్మణ్, సాయి, మధు, కిరణ్, రవీందర్‌రెడ్డి, మహేష్ తదితరులున్నారు.

## కుర్మేడులో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

చింతపల్లి,14సెప్టెంబర్,(ప్రభాతవార్త):



చింతపల్లి మండలంలోని కుర్మేడు గ్రామంలో గురువారం గ్రామ ప్రజలు ఉపవాసాలు ,నియమ నిష్ఠలతో భక్తి శ్రద్ధలతో ముత్యాలమ్మ బోనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుర్మేడు గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ హాజరై సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామస్తులు మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయకమిటి సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుర్మేడు గ్రామ ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలం, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు.

## చందంపేట మండల పరిధిలో నేడు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పర్యటన

**..... పలు కార్యక్రమాలలో పాల్గొననున్న ఎమ్మెల్యే**

చందంపేట,14సెప్టెంబర్,(ప్రభాతవార్త):
చందంపేట మండల పరిధిలో నేడు (శుక్రవారం)దేవరకొండ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రవీంద్రకుమార్ పర్యటించనున్నారని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల సర్వయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మన ఊరు మన ప్రభుత్వం మన పథకాలు కార్యక్రమంలో పాల్గొంటారని,అదేవిదంగా వివిద ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొంటారని,మండల ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సకాలంలో హాజరు కావాలని అన్నారు.

## మేరా మిట్టి మేరా దేశ్

దేవరకొండ,14సెప్టెంబర్,(ప్రభాతవార్త):



దేవరకొండ మండలంలోని పడమటిపల్లి ,బొడ్డుపల్లి ,కొండ భీమనపల్లి గిరిజన తండా,గ్రామాలలో గురువారం ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమం బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఎర్ర భిక్షపతి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ పార్టీ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహ హాజరై మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులైన సైనిక, సాయుధ ధళాల స్మారకార్థం ఏర్పాటు చేయనున్న అమృత్ వాటిక నిర్మాణానికి గ్రామ గ్రామగ్రామాన మట్టి సేకరణ చేస్తూ భారతీయులందరినీ ఏకం చేస్తూ బలమైన భారత దేశాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ప్రధాని ఈ మహోత్తర కార్యక్రమం చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మేరామాటి మేరా దేశ్ కార్యక్రమ ఇన్చార్జ్ రెడ్డి శంకర్, తిరుపతిగౌడ్, మల్లేష్ నాయక్, రాము నాయక్, దశరథ, బొడ్డు అంజి, వెంకట్ , దర్శనం శ్రీను, హనుమంతు, సైదులు, జయరాం, యాగిరి, నేనావత్ గణేష్, అంకురి అరవింద్, గ్రామ పెద్దలు , తదితరులు పాల్గొన్నారు.

## నాగవారిగూడెంలో జీవాల పంపిణీ

సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త
సంస్థాన్‌నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామంలోని నాగవారిగూడెంకు చెందిన పెంపకం దారులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 6 యూనిట్ల జీవాలను గురువారం సర్పంచు సుర్వి యాదయ్యగౌడ్ పెంపకం దారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెంపకం దారులు, గ్రామస్తులు తదితరులున్నారు.



## నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో ఇందిరాగాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలి

*నకిరేకల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :*

నకిరేకల్ మెయిన్ సెంటర్‌లోని సర్కిల్‌లో ఇందిరాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ మాట్లాడుతూ నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో ఆధునీకరణ పనులలో భాగంగా సర్కిల్ ఏర్పాటు చేస్తుండడంతో భారత మాజీ ప్రదాని ఇందిరాగాంధీ విగ్రహాన్ని పున:ప్రతిష్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చామల శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య, నాయకులు పన్నాల రంగమ్మ



రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యాస కర్ణాకర్‌రెడ్డి, గార్లపాటి రవీందర్‌రెడ్డి, బ్రహ్మదేవర రమేష్, గుణగంటి రాజు, వంటెపాక అంబేద్కర్, రియాజ్‌ఖాన్, నకిరేకంటి శ్రీనివాస్, షేక్ లతీఫ్, కొండ అంజమ్మ, చెవుగోని లక్ష్మి, అబ్దుల్ మజీద్, శంకర్, రాజశేర్,ప్రసాద్, నాగరాజు, సతీష్ తదితరులు ఉన్నారు.




# అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించి ప్రమాదాలు నివారించాలి

*చిట్యాల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*



చిట్యాల పట్టణంలో జాతీయ రహదారిపై అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రమాదాలను నివారించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ ఆధ్వ ర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారం భించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి విస్తరణ సమయంలోనే అండర్‌పాస్ నిర్మాణం లేదా బైపాస్ నిర్మించాలని సూచించినా కొంత మంది వ్యాపారులు, కొన్ని వర్గాల ప్రజలు అంగీకరించకపోవడంతో ఇప్పుడున్నట్లు రోడ్డును నిర్మించా న్నారు. హైద్రాబాద్ - విజయవాడ హైవేతో పాటు భువనగిరి రోడ్డుకు వెళ్లే వాహనాల సంఖ్య పెరగడంతో తరుచుగా ప్రమాదాలు జరుగు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం కేంద్రం నిధులు కేటాయించి పనులు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, పోలీస్ శాఖ, జీఎంఆర్ సంస్థ ప్రమా దాలు జరగకుండా ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల నివారణ కోసం చర్యలు తీసుకోనట్లయితే రాజకీయాలకతీతంగా అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ఉమ్మడి ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నారబోయిన శ్రీనివాస్, రుద్రారపు పెద్దులు, శీల రాజయ్యతో పాటు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్యయాదవ్, బోడ శ్రీనివాస్, బిఎస్పీ నకిరేకల్ ఇంచార్జి మేడి ప్రియదర్శిని, బిజెపి జిల్లా నాయకులు చికిలంమెట్ల అశోక్, టిడిపి జిల్లా నాయకులు సుదర్శన్, బిఆర్ఎస్ నాయకులు గుండెబోయిన సైదులు, సింగిల్‌విండో చైర్మన్ రుద్రారపు భిక్షపతి ఉన్నారు.

## అండర్ పాసింగ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సంతకాల సేకరణ

*చిట్యాల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*

పట్టణంలో ప్రతి రోజు జరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా జాతీయ రహదారిపై అండర్ పాసింగ్ బ్రిడ్జి నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని బిఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో సంతకాల సేకరణ చేపట్టారు. ట్రాఫిక్ ఎక్కువ కావడంతో విపరీతమైన రద్దీ ఏర్పడి తరుచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తూ ఎంతో మంది మృత్యువాత పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ కేంద్రంలో అండర్ పాసింగ్ బ్రిడ్జి నిర్మాణం కోసం కేంద్రం నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా పాలకులు మేల్కొని వెంటనే ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేసి అండర్ పాసింగ్ బ్రిడ్జిని నిర్మించాలని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మ ర్రి శోభ, ఎడ్ల విజయ్, జిట్టా నరసింహరాజు, చుక్క నర్సింహ, మహేష్, యోగి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకల ముగింపు

### భక్తి శ్రద్ధలతో స్వామి వారి ఊరేగింపు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*



త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి - ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల6న ప్రారంభ మయిన కృష్ణాష్టమి వేడుకలు గురువారం స్వామి వారి నగర సంకీర్తన, ఊరేగింపు భక్తుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి. ఈ నెల 6 నుండి స్థానిక వాసవీ భవన్‌లో జరిగిన విశేష పూజా కార్యక్రమాలలో భాగంగా ప్రతి రోజు ఉదయం సాయంత్రం భగవద్గీత శ్లోకాల పఠనం, ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల త్రిమత ఆధ్యాత్మిక గ్రంధాలు మరియు ప్రసంగాల ప్రదనర్శన పూజా కార్యక్రమాలను నిర్వహించారు.గురువారం పూజా కార్యక్రమాల అనంతరం భక్తి శ్రద్ధలతో తుది పూజలను నిర్వహించి విశేష వాహనంపై స్వామి వారి ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కృష్ణలీల పారాయణ చేస్తూ నిర్వహించారు.కార్యక్రమంలో భువనగిరి శాఖ దేవేదంర్, నార్కట్‌పల్లి అధ్యక్షుడు ప్రవీణ్, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య మహాసభ మండలాధ్యక్షుడు పాల్వాయి భాస్కర్ రావు,సమితి సభ్యులు వీరయ్య, నక్షత్ర, లింగస్వామి, శశికాంత్, కుమార్, మాధవి, లత , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*



కిషోర బాలికలు, తల్లులు, గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని ఎఎన్ఎంలు అండాలు, సాయివాణిలు సూచించారు. మండలంలోని ఆరె గూడెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా లభించే పప్పులు, చిరుధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరల్లో లభించే పోషక విలువలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆరు నెలల నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి, ఆశా కార్యకర్త చంద్రకళ, అంగన్ వాడీ టీచర్ నవనీత, ఆయాలు జ్యోతి, ముత్తమ్మ, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి

### నాల్గవ రోజు కొనసాగిన అంగన్‌వాడి టీచర్ల సమ్మె



**నకిరేకల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవదిక సమ్మె గురువారం నాల్గవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమ్మెకు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రాచకొండ వెంకట్‌గౌడ్ మద్దతు తెలిపి మాట్లాడుతూ దాదాపు 70వేల మంది అంగన్‌వాడి ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. అంగన్‌వాడి టీచర్లుకు రూ.26వేలు కనీస వేతనం ఇవ్వాలని, హెల్త్‌కార్డులు, ఉద్యోగ విరమణ సమయంలో బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్స్‌కు రూ.5లక్షలు అమలు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్స్ ధనమ్మ, గౌరి, లక్ష్మి, శోభారాణి, సరిత, అండాలు, లుర్ధుమేరి, లలిత, జయమ్మ, అరుణ, సుమిత్ర, చంద్రమ్మ, మంగ, కవిత, విజయలక్ష్మి, నాయకులు గుడుగుంట్ల బుచ్చిరాములు, కొపనఉపల అంజయ్య, పొడిశెట్టి అంజయ్య, పొడిశెటి వీరయ్య, భీమనబోయిన సైదులు, పుట్ట జానయ్య తదితరులు ఉన్నారు.

## 24న విస్తృత స్థాయి సమావేశానికి హాజరు కావాలి

*నకిరేకల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :*



ఈనెల 24న జరిగే బూత్ స్థాయి విస్తృత కార్యకర్తల సమావేశానికి అన్ని మండలాలలో ప్రతి బూత్ నుండి 20 నుండి 30మంది కార్యకర్తలు హాజరు కావాలని బిజెపి నేషనల్ కౌన్సిల్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్, కపిలవాయి దిలీప్‌లు పిలుపునిచ్చారు.నకిరేకల్‌లోని వినాయక బంకెట్ హాల్‌లో గురువారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశానికి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మైల నర్సింహ్మా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెపూరి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, గోలి ప్రభాకర్, ఐతగోని అనిత, మండల వెంకన్న, పల్స శ్రీను, యానాల శ్రీనివాస్‌రెడ్డి, కొరివి శంకర్, గోపి, శ్రీనివాస్ ఉన్నారు.

## ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

*చిట్యాల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*

శాంతియుతంగా దీక్ష చేపట్టిన కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి దీక్షను పోలీసులు భగ్నం చేయడాన్ని నిరసిస్తూ గురువారం పట్టణంలో బిజెపి నాయకులు ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అరెస్టులతో కార్యకర్తలను భయపెట్టలేరని పార్టీ రాష్ట్ర నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, కన్నెబోయిన మహాలింగం, పాపని వనజ వాసుదేవ్, చికిలంమెట్ల అశోక్, గుండాల నరేష్‌గౌడ్, పల్లె వెంకన్నగౌడ్, కోళ్ల స్వామి, నాగచారి, అంశాల అనిల్, నీలా నరసింహ, సోమగాని నరసింహ, మైల పరమేష్, రాచాకొండ నరేష్‌లు ఉన్నారు.





## క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

నడిగూడెం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : క్రీడా స్ఫూర్తితో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని పరిపూర్ణ విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుతుందని, జీవితాన్ని చదవడంలో క్రీడలదే ప్రముఖ పాత్ర అని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ నియోజకవర్గ స్థాయి క్రీడలను గురువారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ముందుగా ఎమ్మెల్యేకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఎమ్మెల్యే జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గాన్ని క్రీడా హబ్‌గా తీర్చిదిద్దాలన్నారు. జీవితంలో ఒత్తిడిని జయించేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. జిల్లాలో వ్యాయామ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్వంత ఖర్చులతో ఎమ్మెల్యే ఈ క్రీడలను నిర్వహించారు. ఆయనను ఉపాధ్యాయులు ఘనంగా సనా ్మనించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సలీం షరీఫ్, స్కూల్ ్ గేమ్స్ సమాఖ్య జిల్లా కార్యదర్శి ఆజంబాబా, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేశం, డివిజన్ అధ్యక్షుడు గడ ్డం వెంకటేశ్వర్లు, ప్రకాష్, నాగేశ్వరరావు, తహసీల్దార్



నాగేశ్వరరావు, సింగిల్‌విండో చైర్మన్ల పుట్టా రమేష్‌గౌడ్, గోసుల రాజేష్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంపద వనాల పనుల పరిశీలన



నడిగూడెం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని సిరిపురం, నారాయణపురం గ్రామాలలో గురువారం సంపద వనాల పనులను జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సిహెచ్. ప్రియాంక పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో పెంచుతున్న చెట్లను సంపద వనాల్లో పెంచాలని సూచించారు. చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి మొక్కలు, చెట్లు దెబ్బతినకుండా చూడాలన్నారు. నడిగూడెంలో కూడా సంపద వనాల పనుల విషయమై ఎంపిడివో యర్రయ్యను అడిగి తెలుసుకున్నారు. సంపద వనాల పెంపకానికి కేటాయించిన స్థలాన్ని శుభ్రం చేసి పనులు వేగవంతం చేయాలన్నారు. అధికారులకు పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, నాగేందర్‌రెడ్డి, హార్టికల్చర్, ఫారెస్ట్, ఎన్నెస్పీ, ప ంచాయితీరాజ్‌శాఖ అధికారులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# అంజయ్య, జంగమ్మల మృతి విద్యుత్‌శాఖ, ప్రభుత్వ హత్యలే

మృతుల కుటుంబాన్ని ఆదుకోకపోతే
రాష్ట్ర విద్యుత్‌కార్యాలయాన్ని ముట్టడిస్తాం
దీనికి కారణమైన సంబంధిత అధికారులు
వెంటనే సస్పెండ్ చేయాలి
మృతుల కుమారుడికి రూ.1లక్ష
ఆర్థిక సహాయం అందించిన కోమటిరెడ్డి



వలిగొండ, ప్రభాతవార్త : మండలంలోని నాగారం గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై బుధవారం వ్యవసాయ పొలంలో భార్యభర్తలు బంధ అంజయ్య, జంగమ్మల మృతి విద్యుత్ శాఖ, ప్రభుత్వం చేసిన హత్యలేనని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి విద్యుత్ అధికారులు, ప్రభుత్వంపై మండిపడ్డారు. గురువారం జరిగిన అంత్యక్రియల్లో ఆయన పాల్గొని భార్యభర్తల పార్థివదేహాలపై పూలమాలలు వేసి కంటతడి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన ఫోన్‌లో విద్యుత్ అధికారులు ప్రభాకర్‌రావు, రఘుమారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలతో మాట్లాడి బాధ్యులైన ఎస్‌సీ డీఈ, ఏఈలను వెంటనే సస్పెండ్ చేసి మృతుల కుమారుడికి ఇంజనీర్ ఉద్యోగం ఇవ్వాలని, ఎక్స్‌గ్రేషియా వెంటనే మంజూరు చేయాలని ఆదేశించారు. భార్యభర్తల మృతి యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను కంటతడి పెట్టించిందని ఆవేదన చెందారు. ఎస్‌సీ, డీఈని సస్పెండ్ చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కొడుకు కేటీఆర్‌లు అబద్ధపు మాటలు మాట్లాడకుండా ప్రజల ఆత్మగౌరవం కావాలి, నల్లగొండ జిల్లా ప్రజలు మూసీ డ్రైనేజీ నీళ్లు మాకు ఇచ్చి కొండ పోచమ్మ, నిజాంసాగర్ నీళ్లు నీ ఫామ్‌హైస్‌కు తరలించి అటునుండి కిందకు పంపకుండా పై ప్రాంతానికి పంపుతున్నావ్ .. మాకు మంచినీళ్లు వద్దా మేము బ్రతకొద్దా అని అన్నారు. 120 మంది ఐఏఎస్ అధికారులు ఉండగా రిటైర్డ్ అయిన వారిని సీఎండీలుగా పెట్టుకుని దోపిడికి పాల్పడుతున్నారని, వారు ఎక్కడ సంతకం చెయ్యి అంటే అక్కడ చేస్తారని, యువ ఐపీఎస్‌లు అయితే దోపిడీకి సంతకాలు చేయరని, కావున వారికి పోస్టింగ్‌లు ఇవ్వకుండా దోపిడికి పాల్పడుతున్నారని, మీ కాలం దగ్గర పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంజయ్య, జంగమ్మల కాలం చెల్లినట్లు మీ కాలం కూడా చెల్లేందుకు తెలంగాణ ప్రజలు పూనుకున్నారని అన్నారు. జంగమ్మ, అంజయ్యల కుమారుడిని ఓదార్చి నేను ఉన్నాను అని భరోసా ఇచ్చి రూ.1లక్ష ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోకపోతే తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులుగౌడ్, పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, తుమ్మల యుగేందర్‌రెడ్డి, పలుసం సతీష్, స్థానిక సర్పంచ్ తీగల కిష్టయ్య, ఎంపీటీసీ చెరెదే సునీత నాగేశ్వర్, బడుగు సత్యనారాయణ, కందాల రామకృష్ణారెడ్డి, చిత్తాపురం ఎంపీటీసీ సామ రాంరెడ్డి, గుండు దానయ్య, పబ్బు శ్రీనివాస్, బత్తిని సైదులు, నాగేష్, మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సోనియమ్మకు స్వాగతం పలకడం ప్రతి ఒక్కరి బాధ్యత ..వీ.హెచ్.హనుమంతరావు

-ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున వెళ్దాం .. బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వి.హెచ్.హనుమంతరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 17వ తేదీన జరగబోయే కాంగ్రెస్ పార్టీ విజయభేరీ సభకు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వి.హెచ్.హనుమంతరావు మాట్లాడుతూ .. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న మోసాలను వివరించారు. తెలంగాణ కోసం యావత్ సకల జనుల పోరాటం, విద్యార్థులు ఆత్మబలిదానాలు చూసి చలించి తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అని అన్నారు. అందుకే ఆ మహానాయకురాలికి స్వాగతం పలకడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, విజయ భేరీ సభను విజయవంతం చేసేందుకు పార్టీ నేతలతో జిల్లా కాంగ్రెస్ నేతలు సమన్వయం చేసుకోవాలన్నారు. సోనియాగాంధీ సెప్టెంబర్ 17వ తేదీన మీటింగ్‌లో 5 గ్యారెంటీ స్కీమ్ పథకాన్ని ప్రకటిస్తారన్నారు. 18న క్యాడర్ అంతా రాష్ట్రంలోని గడపగడపకు వెళ్ళి ఈ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో అవినీతికి కేరాఫ్‌గా మారిన కేసీఆర్‌ను ఓడించి తీరాలన్నారు. తరుచూ తెలంగాణ తెచ్చిన అని చెప్పుకుంటూ కేసీఆర్ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ఇచ్చిన మన కాంగ్రెస్ సత్తా ఏందో చూపించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని గ్రామ, గ్రామానికి వెళ్ళి ప్రజల కష్టాలు తీర్చేందుకు కృషి చేద్దామని వి.హెచ్ అన్నారు. ఈ సమావేశంలో ఆలేరు నియోజకవర్గం సభ జనసమీకరణ ఇంచార్జ్ పసుపుల ప్రభాకర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఐలయ్య, టీపీసీసీ సెక్రటరి జనగామ ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, ఈరసారపు గిరిగౌడ్, ఎంపీపీలు చీరశ్రీశైలం, తండా మంగమ్మశ్రీశైలం, కౌన్సిలర్లు ముఖ్యర్ల మల్లేష్, మండల పార్టీ అధ్యక్షులు మహేందర్‌గౌడ్, యాసా లక్ష్మారెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌బాబు, రాంరెడ్డి, సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, యాదగిరిగుట్ట సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భరత్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు బంధారపు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామపంచాయతీగా పానుగోడు

అవార్డు అందించిన మంత్రి దయాకర్‌రావు

గరిడేపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : గరిడేపల్లి మండలం పానుగోడు గ్రామపంచాయతీకి గురువారం రాష్ట్ర గ్రామీణఅభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సర్పంచ జోగు సరోజని పిచ్చిరెడ్డికి రా ష్ట్రస్థాయిలో పొందిన అవార్డును అందచేశారు. అవార్డు పొందేవిధంగా గ్రామపంచాయతీని తీర్చిదిద్దిన సర్పంచును, సంబంధిత మండల అధికారులను ఆయన ప్ర త్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా సర్పంచు జోగు సరోజనిపిచ్చిరెడ్డి మాట్లాడుతు ఎంతో కష్టపడి గ్రామపంచాయతీలో లక్ష్యాలను సాధించగలిగామని, చేసిన కష్టానికి ప్రతిఫలంగా ఈఅవార్డు దక్కటం పట్ల ఎంతో సంతృప్తిగా ఉందని తెలిపారు. ఈఅవార్డు రావడంకోసం పడిన కష్టంలో పాలుపంచుకున్న మండల అధికా రులకు, సహకరించిన గ్రామప్రజలకు ప్రతి అభివృద్ధి విషయంలో మా వెనుక ఉండి ప్రోత్సాహని ్చ అందించిన హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డికి , జిల్లా కలెక్టర్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సూర్యాపేట డిఆర్‌డిఏ పిడి సుందరి కిరణ్‌కుమార్, ఎంపిడివో వనజ, ఏపివో సురేష్,ఎంపివో, పంచాయతీ కార్యదర్శితో పాటు పలువురు జిల్లా,మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

ఈ నెల 10 నుండి 17 వరకు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని యల్లారెడ్డిగూడెంలో జరిగిన ఆశాఖ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ప్రపంచప్రఖ్యాతి లభించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఐదు సంవత్సరాల నెల రోజుల పాటు కొనసాగిన సుదీర్ఘ పోరాటం అని , దీనితో ఎటువంటి సంబంధం లేని ఆర్ఎస్ఎస్, బిజెపి ఈ రోజు పోరాటాలను వక్రీకరిస్తూ తన పాత్రను అందులో జోడించు కుంటున్నారని ఆరోపించారు.సాయుధ పోరాట తొలి యోధురాలు చాకలి ఐలమ్మతో పాటు 2500 మంది నాయకులు మరణించారని, మొత్తం పోరాటంలో 4000 మంది అమరులయ్యారని, 3000 గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పడ్డాయని గుర్తుచేశారు.పోరాట వార్షికోత్సవాల సందర్భంగా ఈ నెల 15న నార్కట్‌పల్లి మండల వ్యాప్తంగా 200 సైకిల్ మోటార్ల ర్యాలీ నిర్వహిస్తూ సాయుధ రైతాంగ పోరాటాన్ని ప్రజలకు వివరిస్తూ కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో శాఖ కార్యదర్శి దండు నాగరాజు, మండల కమిటీ సభ్యులు దండు రవి, ప్రజా నాట్య మండలి దండు శంకర్, మాదగోని సైదులు, బొల్లె ద్దు సైదులు, శంకరయ్య, బొడ్డుపల్లి శంకరయ్య, దండు శ్రీను, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

- నియోజవర్గ వ్యాప్తంగా ఒకే రోజు 1000 మందికి పైగా చేరిక
- పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన మహేందర్‌రెడ్డి



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో గురువారం బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికల పర్వం కొనసాగింది. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని ముచ్చటగా మూడవసారి ప్రకటించిన రోజు నుండి పార్టీలోకి వరుసగా భారీ సంఖ్యలో ఆలేరు నియోజకవర్గంలోని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని అన్నారు. గురువారం ఆలేరు నియోజకవర్గంలోని రాజాపేట మండలం చల్లూరు గ్రామం నుండి 300ల మంది, రాజాపేట మండలం పాముకుంట గ్రామం నుండి 200ల మంది, యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు గ్రామం నుండి 100 మంది, అలాగే ఆత్మకూరు మండలం సింగారం, రైకంపేట గ్రామాల నుండి 300ల మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారని అన్నారు. వీరందరికి పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండలం పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, రాజాపేట మండలం నుండి గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, ఎంపీపీ చామకూర గోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సంధిలా భాస్కర్‌గౌడ్, టీఆర్ఎస్ పార్టీ ఆత్మకూరు మండలం నుండి బీసు చందర్‌గౌడ్, మండల అధ్యక్షులు సుధగాని లింగయ్య, టీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రైకన్‌పేట సన్నాల వెంకట్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సింగారం, అన్ని మండలాల గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి - బిఎస్‌పి

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

40 ఏళ్ళ నుండి చిన్నపిల్లలు, బాలింతలు, గర్భిణీలను పౌష్టికాహారం, విద్యాబుద్ధులు, అందించడంతో పాటు ఇతర డిపార్ట్‌మెంట్లకు సంబంధించిన సర్వేలు వంటివి చేసి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా ఉన్న అంగన్ వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని బిఎస్‌పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ మేడి ప్రియదర్శిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం నార్కట్‌పల్లి మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగుల ధర్నాకు ఆమె సంఘీభావం పలికి ధర్నాలో పాల్గొని మాట్లాడారు.నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయినా వారికి చెల్లించే బిల్లులు పెరగకపోవడం, చాలీ చాలని వేతనాలతో వారు పడుతున్న ఇక్కట్లు ప్రభుత్వానికి పట్టవా అని ఆమె ప్రశ్నించారు.వారి న్యాయపరమైన సమస్యలకు సరైన పరిష్కారం చూపకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చెరుకుపల్లి శాంతి కుమార్, చిట్యాల అధ్యక్షుడు గ్యార శేఖర్, కేతెపల్లి ఎడ్ల విజయ్ , నాయకులు కృష్ణ, మహేష్, సంతోష్, ఉదయ్, యోగి,బిఎస్‌పి నాయకులు , కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# అమృతవాటిక కోసం మట్టి సేకరణ

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు నా మట్టి – నా దేశం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని 63వ బూత్ పరిధిలో ఇంటింటి నుండి మట్టిని సేకరించారు. ఢిల్లీలో నిర్మించతలపెట్టిన అమృతవాటిక కోసం ప్రతి ఇంటి నుండి మట్టిని సేకరించి పంపించనున్నట్లు బూత్ అధ్యక్షుడు రాచకొండ నరేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశం, బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పాపని వనజ, సీనియర్ నాయకులు పావని వాసుదేవ్, గరిషె ఎల్లయ్య, సోమగోని నర్సింహా, గరిషె శ్రీనివాస్, జవాజి రమేష్, మైళ్ల పరమేష్, నీల నరసింహా, రెడపాక శంకర్, నల్లగంటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అమిత్‌రెడ్డి ఆర్థిక చేయూత

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రొయ్య మురళి తండ్రి రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర శాసనమండలి చైర్మన్ తనయుడు, గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి గురువారం గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, సోమనబోయిన మహేష్, దండంపల్లి శివ, బోయ సాయి, తరుణ్, మర్రి రమేష్, అశోక్ పాల్గొన్నారు.



# మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



ఇటీవలి విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాదు వచ్చిన మంత్రి కేటీఆర్‌ను నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య గురువారం ప్రగతి భవన్‌లో మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు, నకిరేకల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ప్రకటించడంపట్ల ధన్యవాదాలు తెలిపారు.

# వినాయక నిమజ్జన వేడుకలను ఒకే రోజు నిర్వహించుకోవాలి

చౌటుప్పల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలో త్వరలో నిర్వహించబోయే వినాయక చవితి వేడుకల్లో నిమజ్జన శోభయాత్రను ఈ నెల 27వ తేదీన ఒక్క రోజు నిర్వహించు కోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పిలుపునిచ్చారు. గురువారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ పుర ప్రజలు నిమజ్జన వేడుకలను ఒక్క రోజు నిర్వహించుకుంటే బాగుంటుందన్నారు. ప్రజలంతా భక్తి శ్రద్ధలతో వినాయక చవితిని జరుపుకోవాలన్నారు. ఒకే రోజు అన్ని వినాయకులకు నిమజ్జన యాత్ర నిర్వహిచే పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంటుందన్నారు.

# చౌటుప్పల్‌లో సీఎం కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

చౌటుప్పల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి నిరుద్యోగులకు సంఘీభావంగా నిర్వహించిన 24 గంటల దీక్షను భగ్నం చేయడం దారుణమని, ప్రభుత్వ తీరును నిరసిస్తూ బిజెపి మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి సిఎం కేసిఆర్ చిత్ర పటానికి దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రిక్కల సుధాకర్‌రెడ్డి, దూడల భిక్షం, రామనగోని శంకర్, దాసోజు భిక్షమాచారి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, బత్తుల జంగయ్య, ఊడుగు యాదయ్య, దిండు భాస్కర్, భిక్షపతి, వంశీ, గణేష్, మహేందర్, సురేష్, సత్తయ్య, పాండు, లింగస్వామి, వినయ్‌రెడ్డి, బీరప్ప, కిరణ్, శేఖర్ తదితరులున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తున్న అంజన్‌గౌడ్

అనంతగిరి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిమెట్ల రామకృష్ణ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు సంస్థలు జీతభత్యాలు ఇవ్వకపోయినా, ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో జర్నలిజం రంగాన్ని ఎంచుకుని అనేక మంది జర్నలిస్టులు తమ విధులను కొనసాగిసు_న్నారన్నారు. ఈ క్రమంలోనే కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టులకు వారి స ంక్షేమం దృష్ట్యా జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్ చొరవ తీసుకుని స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ దృష్టికి తమ సమస్యలను తీసుకుపోయి ప్రతి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నారని, ఆ క్రమంలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించేలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అతి త్వరలోనే మండలంలోని అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు కానున్నట్లు తెలిపారు. యూనియన్ బలోపేతానికై జర్నలిస్టులు నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# టీడబ్ల్యూజెహెచ్ 143 నూతన మండల కమిటీ ఎన్నిక

ఆలేరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త: టీయూడబ్ల్యూజెహెచ్ 143 జర్నలిస్ట్ యూనియన్ ఆలేరు మండల నూతన కమిటీ గురువారం స్థానిక పట్టణ కేంద్రంలోని కెజెఆర్ గార్డెన్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టపర్తి బాస్కర్, జిల్లా అధ్యక్షులు జూకంటి అనిల్, ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు గుండు మహేందర్, గౌరవ అధ్యక్షులు జూల శ్రీదర్, ప్రధాన కార్యదర్శిలుగా దూడలా సాగర్, దాడిగే రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట అరె భాను ప్రసాద్, సిరిగిరి స్వామి, ఉపాధ్యక్షులు పాపకారి మాదవరెడ్డి, అరె నరేష్, సహాయ కార్యదర్శిలుగా కుళ్ల సిద్దులు,ఎర్ర శేఖర్, కోశాదికారి సామల సిద్దులు, ప్రచార కార్యదర్శి అరె సాయి, కార్యవర్గ సభ్యులు జూకంటి బీరప్ప, సీసా సాయికుమార్, మాదూరు సురేష్, వంశీరెడ్డి, కొల ఉపేందర్, గుండు మధుసుదన్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ టీడబ్ల్యూజెహెచ్ 143 సంఘంకు



అభివృద్దికి కృషి చేస్తానని, జర్నలిస్ట్ సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు. నాకు సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాష్ట్ర జిల్లా కమిటీ బాధ్యులకు జూకంటి అనిల్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వంగరి శివకుమార్, హనుమకొండ ఉపేంద్రచారీ, శ్రవణ్ పాల్గొన్నారు.

# విచారణ చేసి తమకు న్యాయం చేయాలంటూ ఆర్డీఓకు ఫిర్యాదు

మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: దామరచర్ల మండలం నునావత్ గ్రామపంచాయతీ పరిధిలోని సాత్‌తండాకు చెందిన లావూరి పత్య గ్రామంలోని సర్వే నెంబర్ 360లో 1.20 ఎకరాల భూమిలో గత 40ఏళ్లుగా తమ పూర్వీకుల నుండి సాగు చేసుకుంటున్నామని, గతంలో అప్పటి తహశీల్దార్, ఆర్ఐలు పట్టాలు అందజేశారన్నారు. తమ పట్టా భూమిలో రోడ్డు ఉందంటూ తప్పుడు ధృవీకరణ పత్రం అందించారంటూ దామరచర్ల తహశీల్దార్‌పై సాత్‌తండాకు చెందిన లావూరి పత్య ఆర్డీఓకు గురువారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత సదరు భూమిని నా కుమారులు పేరిట దరణిలో నమోదు చేసి కొత్త పాస్‌పుస్తకాలు అందజేశారన్నారు. కాగా ఏడాది కితం లావూరి బీక్యాతండా సర్పంచ్ గుగులోతు సైదానాయక్ తమ భూమిని ఆక్రమించేందుకు హద్దురాలను తొలగించి రోడ్డు నిర్మాణం చేపట్టారని, తాము అడ్డుకొని కుల పెద్దలకు, అప్పటి అధికారులకు ఫిర్యాదు చేయగా ఆర్ఐ, వాడపల్లి ఎస్ఐల సమక్షంలో డిఐ బాలాజీనాయక్ సర్వే చేసి తమ భూముల్లో ఎలాంటి రోడ్డు లేదని నిర్ధారించినట్లు తెలిపారు. నాటి నుండి తాము మా పొలంలో పనులు



చేసుకుంటూ ఉండగా తిరిగి ఏడాది తర్వాత కొద్ది రోజుల క్రితం అధికార పార్టీ సర్పంచ్ అయిన సైదానాయక్ తన పలుకుబడితో కొత్తగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ వద్ద మా పొలం నుండి రోడ్డు ఉందంటూ తప్పుడు ధృవీకరణ పత్రాన్ని తీసుకొచ్చి, పోలీసులను ఉసిగోలిపి తమ పొలంలో పనులు చేసుకుంటున్న ట్రాక్టర్స్ సీజ్ చేసి తమపై అక్రమంగా కేసులు బనాయించి వేధిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి తమకు న్యాయం చేయాలంటూ ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి వేడుకలను జరుపుకోవాలి

మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: ఈనెల 18 నుండి నిర్వహించే గణేష్ నవరాత్రి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఆర్డీఓ చెన్నయ్య, డిఎస్పి వెంకటగిరిలు కోరారు. గురువారం సాయంత్రం స్థానిక రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన శాంతి కమిటి సమావేశంలో చైర్మన్ భార్గవ్ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద పారిశుద్ధ్య పనులు, మున్సిపల్ అధికారులను కోరారు. గణేష్ నిమజ్జన ప్రదేశాలలో బారికేడ్‌లు ఏర్పాటు చేయాలని, ఇబ్బందులు పడకుండా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను ఆర్డీఓ చెన్నయ్య ఆదేశించారు. నాగార్జునసాగర్ డ్యామ్, ఎడమకాల్వలో నీరు లేనందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మైక్ పర్మిషన్ తీసుకోవాలని, కాలనీల్లో ఇబ్బందులు కలగకుండ సౌండ్‌సిస్టం ఉండాలని డిఎస్పి వెంకటగిరి కోరారు. మండలంలో ప్రతి రాత్రి ఒక్కరూ ఉండాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ ఏర్పాట్లు చేయాలని కోరాఉ.. విద్యుత్ సరఫరా సక్రమంగా చేయాలని, పూజల సమయంలోనే విద్యుత్ ఉండం లేదని బిజెపి జిల్లా



ఉపాధ్యక్షుడు బంటు సైదులు అన్నారు. ప్రశాంత వాతావరణంలో గతంలో జరిగాయని ఈ సారి కూడా జరుగుతాయని బిజెపి జిల్లా నాయకులు రేపాల పురుషోత్తంరెడ్డి అన్నారు. బిజెపి పట్టణ ప్రధానకార్యదర్శి చిలుకూరి శ్యామ్,వస్కుల మట్టయ్య, బంటు వెంకటేశ్వర్లు, మౌలానామోహమ్మద్ జావేద్, ఉదయ్‌భాస్కర్, ఎండి ఖాదర్, డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ కేసా రవి, విద్యుత్ ఎడి వేణుగోపాల్, ఎఇ రాంబాబు, సిఐలు రాఘవేందర్, నర్సింహ్మారావు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ, మండపాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి మండపాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి

మఠంపల్లి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



వినాయక చవితి సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేయనున్న వేడుకలలో భాగంగా మండలవ్యాప్తంగా వివిధ గ్రామాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే కమిటిల సభ్యులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని మఠంపల్లి ఎస్ఐ బాలకృష్ణ అన్నారు. గురువారం లోకల్ స్టేషన్‌లో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయక చవితి మండపాల వద్ద కమిటివారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన అన్నారు.

## లోతట్టు ప్రాంతాల వర్ష బాధితులకు ఆర్థిక సహాయం

మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: మిర్యాలగూడ పట్టణంలో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన లోతట్టు ప్రాంతాల వాసులకు టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణంలోని 28వ వార్డు రాజా రైస్‌మిల్ రోడ్డులో, 40వ వార్డు శాంతినగర్‌లోని లోతట్టు ప్రాంతాలు ఇటీవల కురిసిన వర్షాలకు వరద నీరు ఇళ్లలోకి చేరి సామాగ్రి తడిచిపోయి నష్టపోవడంతో ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుడు పాదిల వెంకన్నయాదవ్ రఘువీర్‌రెడ్డి దృష్టికి తీసుకపోగా వెంటనే స్పందించిన ఆయన ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున 8 కుటుంబాలకు ఆర్థిక సహాయం ప్రకటించడంతో ఈ నగదును గురువారం బాధిత కుటుంబాలకు వెంకన్నయాదవ్ చేతులమీదుగా అందజేశారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందిపడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను కోరారుపలువురు నాయకులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ వార్త

## జిల్లా జౌళిశాఖ ఏడీకి వినతిపత్రం అందజేత

ఆలేరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు త్రిఫ్టు చేనేత బీమాతో పాటు, చేనేత మిత్ర పథకంకు పథకాన్ని అర్హులకే అందజేయాలని చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు గుట్టు రాజు డిమాండ్ చేశారు. గురువారం చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా జోళిశాఖ ఏడీ విద్యాసాగర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీదర్ చెన్న రాకేశ్ కోశాదికారి చింతకింది గిరిప్రసాద్ ఎలగందుల సిద్దులు, కటకం లక్ష్మన్, వెగ్గల్ దాస్ నాగరాజ్, బోగ రాజయ్య, పెండం సతీష్, బేతి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అన్నారు. గురువారం పట్టణంలోని సీఐటియు కార్యాలయంలో జిపి కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 34 రోజులుగా జిపి కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమ్మె విరమించండి... సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడంతో వారి మాటను గౌరవించి సమ్మెను తాత్కాలికంగా విరమింపజేయడం జరిగిందన్నారు. 15 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికి నెలరోజులైనా వారి సమస్యలు పరిష్కరించలేకపోవడంతో జిపి కార్మికులు మరల సమ్మెకు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్, షేక్ అస్సానియా, వెంకటరెడ్డి, రత్నం, చంటి, రామకృష్ణ, నాగరాజు, సురజ్, వెంకటేశ్వర్లు, ఎల్లమ్మ, సరిత, శ్రావణి, మరియమ్మ, సైదులు, పున్నయ్య, రంగారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

త్రిపురారం,14సెప్టెంబర్,ప్రభాతవార్త: ఆడపిల్లలు అధైర్యపడకుండా ఆత్మరాస్యతతో ముందుండి ,వివక్షతను అధిగమించాలని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు ఫరీదా బేగం,నాగ మణిలు అన్నారు.మండల కేంద్రంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో



నిర్వహించిన ఆత్మరక్షణ అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ సమాజంలో లింగ వివక్షతను రూపుమాపేందుకు విద్య అవసర మన్నారు.అందుకోసం మగపిల్లలకు ధీటుగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చదువుతోపాటు ఆత్మరక్షణకు ఆటలు,కరాటే ,యోగా వంటి సెల్ఫ్ డిఫెన్స్ అలవర్చుకోవాలని తెలిపారు. జీవితంలో స్థిరపడి తల్లిదం డ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాల న్నా రు.మహి ళలరక్షణ కోసం షీటీం పనిచేస్తుందని, ఆకతాయిలనుండి రక్షణ పొందేందుకు షీటీంకు ఫోన్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలి

ప్రభాతవార్త, సూర్యాపేట

మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించే ఈ విషయంలో యువత ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రకృతి హితమే పండుగల పరమార్థమన్నారు. భారతీయ సంస్కృతిలో ప్రకృతి ఆరాధనకే అధిక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రతి పండుగ వెనుక ఓ మహోన్నత లక్ష్యం దాగి ఉందన్నారు. వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వలన ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. మట్టి గణపతికై ప్రతి ఒక్కరు గట్టి సంకల్పం తీసుకోవాలన్నారు. జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని సూర్యాపేట కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మట్టి విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ వెంకట్రావ్ తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో 2 వేల చిన్న విగ్రహాలు, 125 పెద్ద విగ్రహాలను ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రాజేంద్రప్రసాద్, అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి, ఎఎస్పీ నాగేశ్వరరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ సురేష్‌బాబు, డిఎస్పీ నాగభూషణం, చివ్వెంల జడ్పీటీసి సంజీవ్‌నాయక్, శ్రీనివాస్‌గౌడ్, సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**భూనిర్వాసితులకు అండగా ఉంటాం:**

నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం కిష్టరాయినిపల్లి ప్రాజెక్టు కింద ముంపునకు గురైన భూనిర్వాసితులకు పరిహారం, పునరావాసం కల్పించి అండగా ఉంటామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి హామీ ఇచ్చారు. లక్ష్మణాపురం గ్రామస్తులు గురువారం సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలో మంత్రి జగదీష్‌రెడ్డిని కలిశారు. భూనిర్వాసితుల విన్నపం మేరకు పునరావాస చర్యలు చేపడతామన్నారు. ఈ మేరకు నల్లగొండ కలెక్టర్ కర్ణన్, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితో మంత్రి ఫోన్‌లో మాట్లాడి ఆదేశించారు. ప్రాజెక్టు ముంపునకు గురైన తమకు రంగారెడ్డి జిల్లా సమీపంలో నివాస స్థలాలు కేటాయించాలని మంత్రికి విన్నవించగా సానుకూలంగా స్పందించారు. సీఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రవీందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఈ నెల 18 నుండి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్న దృష్ట్యా ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో వెంటనే ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా నాయకులు బోడ శ్రీరాములు మాదిగ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. బిల్లు ప్రవేశపెట్టని పక్షంలో పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పుట్టల మల్లేష్, మండల అధ్యక్షుడు గంగారపు నాగార్జున, ఉపాధ్యక్షులు గుగ్గిళ్ల సాంసంగ్, నాయకులు మాతంగి అరవింద్, ఎంఎస్ఎఫ్ నాయకులు తరాల కిరీటి యాదవ్ పాల్గొన్నారు.



# ఇంటికో మనిషి ఊరికో బండి కల్లుగీత కార్మికుల మహాధర్నా

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం పెన్‌పహాడ్ మండల కేంద్రంలో పోస్టర్‌ను జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాది మంది చనిపోవడం, కాళ్లు, చేతులు విరగడం, నడుము పడిపోవడం జరుగుతుంది. రాష్ట్రంలో రెండు రోజులకొకరు మృతి చెందుతున్నారు. ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, సేఫ్టీ మోకులు ఇవ్వాలని, సభ్యులందరికీ ద్విచక్రవాహనాలు ఇవ్వాలని, 22న హైద్రాబాద్ ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నోముల వెంకన్న, అబ్బగాని కాశయ్య, బోడ సైదులు, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు కేశగాని లక్ష్మణ్‌బాబు, చామకూరి లింగయ్య, మామిడి వెంకన్న, చామకూరి సైదులు, చామకూరి మల్లయ్య, మామిడి సైదులు, మామిడి దుర్గయ్య, రామలింగం, చెనగాని వీరస్వామి, చిన్నగాని మల్లయ్య, మామిడి అయోధ్య, చామకూరి పెద్ద సైదులు, యలక సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన మండల స్థాయి క్రీడలు

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని 14-17 సంవత్సరాల విద్యార్థులకు నిర్వహించిన ఎస్‌జిఎఫ్ క్రీడలు గురువారంతో ముగిసినట్లు ఎంఈవో నకిరేకంటి రవి తెలిపారు. ఈ క్రీడలను మండల పరిధిలోని నాగులపాటి అన్నారం బ్రిడ్జి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ రామారావు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన దాత చెట్టు వెంకటేశ్వరరావు రూ. 7 వేలు అందించగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు అశోక్ శ్రీనివాస్, జానకి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీ కుర్చీల దర్శనం

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్, సూపర్‌వైజర్లు సమయపాలన పాటించకపోవడంతో గురువారం ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు 24 గంటల సౌకర్యం అందించే ఆసుపత్రిగా ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉండాల్సిన డాక్టర్ మధ్యాహ్నం 1 గంటల వరకు వెళ్లిపోవడంతో వైద్యం కోసం వివిధ గ్రామాల నుండి వచ్చిన రోగులు డాక్టర్ లేకపోవడంతో మరో డాక్టర్ ఉప కేంద్రాలను పరిశీలించడానికి వెళ్లగా రోగులు నిరీక్షించి వెళ్లిపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకుని డాక్టర్, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రోగులు, మండల ప్రజలు కోరుతున్నారు.



# సూర్యాపేట వార్త

## అంగన్‌వాడీ కార్యకర్తల ర్యాలీ

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



సమాన పనికి సమాన వేతనం అందించాలని సిఐటియు ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాలుగో రోజుకు చేరుకోగా ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు స్థానిక ఎంపిడివో కార్యాలయం ఎదుట ర్యాలీ నిర్వహించారు. కనీస వేతనం రూ. 26 వేలు అందించాలని తమ ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకురాలు బొలిశెట్టి భాస్కరమ్మ, లలిత, బుజ్జి, లక్ష్మీ, జానీబేగం, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

## కట్ల నాగమ్మ మృతి పట్ల నివాళులర్పించిన మంత్రి జగదీష్‌రెడ్డి

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



మండల పరిధిలోని అనంతారం గ్రామ బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కట్ల నాగార్జున భార్య కట్ల నాగమణి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగమణి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి గోపయ్య మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపిపి నెమ్మాది భిక్షం, జడ్పీటీసి మామిడి అనిత అంజయ్య, సర్పంచ్ భైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, ఎంపిటిసి మామిడి రేవతి పరంధాములు, సింగిల్‌విండో చైర్మన్ నాతల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, దంతాల వెంకన్న, పొదిల నాగార్జున, బిట్టు నాగేశ్వరరావు, ధనియాకుల సత్యనారాయణ, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, నెమ్మాది నగేష్, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, షేక్ మస్తాన్, యూత్ నాయకులు ప్రణయ్, వార్డు సభ్యులు జినుకల నాగార్జున, నెమ్మాది నరేష్, యల్లంల జగన్, మీసాల లింగయ్య, వగ్గు గోపి, జడ వీరయ్య, నర్సయ్య, రాజు, అరవింద్, శ్రీను, సైదులు, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్ అన్న యువసేన సభ్యుల ఔదార్యం

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



మాచారం గ్రామ పరిధిలోని గుడిబండ తండాకు చెందిన భూక్యా పద్మ దురదృష్టవశాత్తు గత సంవత్సరం మృతిత చెందడం జరిగింది. అతని మొదటి సంవత్సరీకం నిర్వహించడానికి పద్మ ఇబ్బందులను ముదిరెడ్డి రాజేష్‌రెడ్డి యువసేన సభ్యుల దృష్టికి తీసుకురాగా యువసేన సభ్యులు వెంటనే స్పందించి పద్మకు తక్షణ సాయంగా రూ. 5 వేలు నగదు అందించడం జరిగింది. నాగయ్య నాయక్, నవీన్ నాయక్, అనిల్‌నాయక్, నాగ నాయక్, నరేష్ నాయక్, శ్రీనివాస్‌నాయక్, హుస్సేన్ నాయక్, నితిన్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ సభ్యులు, రాజేష్ అన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# కిషన్‌రెడ్డి అరెస్టుకు నిరసనగా బిజేపీ నాయకులు రాస్తారోకో

**తుర్కపల్లి, ప్రభాతవార్త ::**

తుర్కపల్లి మండల కేంద్రంలో గురువారం బిజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మండల కేంద్రంలోని మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి సుభాష్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ .. బుధవారం టీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా రాష్ట్ర బిజేపీ పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని ప్రజా సమస్యలపై నిరసన దీక్ష చేస్తుండగా బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపడాన్ని ఓర్వలేక అక్రమంగా అరెస్టు చేయడం సరైంది కాదని ప్రతిపక్షాలను అణిచివేసే దానిపై చూపిన శ్రద్ధ ప్రజల అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం చొరవ చూపడం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపీ జిల్లా అధికార ప్రతినిధి దొంకెన రాజుగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మేకల శ్రీను, బిజేవైఎం జిల్లా కార్యదర్శి ఏదమ్మళ్ల ఆంజనేయులు, మేకల పాండు, రాగుల శేఖర్, గాదె కృష్ణ, బర్ల లచ్చయ్య, కందుకూరి వేణు, ఎలుగల భాను, జక్కుల నరసింహులు, దొంకెన వంశీ, గోపాల్‌నాయక్, బోయిని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నేడు భువనగిరికి చేరుకోనున్న బీజేపీ తెలంగాణ విమోచన దినోత్సవ ర్యాలీ

**భువనగిరి, ప్రభాతవార్త :**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర మంత్రి, బిజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జీ.కిషన్‌రెడ్డి భాగ్యనగర్ ఓయూ క్యాంపస్ నుండి బయలుదేరిన ర్యాలీ భువనగిరికి చేరుకుంటుంది. రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం పలకడానికి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు పీ.వీ.శ్యాంసుందర్‌రావు అధ్యక్షతన పార్టీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఎల్లమ్మ గుడి వద్దకు చేరుకోగానే అక్కడ గజమాలతో రాష్ట్ర అధ్యక్షుడికి స్వాగతం పలికి పట్టణంలో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి జనగాం మీదుగా వరకాలకు ర్యాలీ చేరుకుంటుందని తెలిపారు. ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, పాశం భాస్కర్, హరి శంకర్‌గౌడ్, పడాల శ్రీనివాస్, నార్ల నర్సింగ్‌రావు, నరేందర్, చిక్క కృష్ణ, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్మోహన్‌రెడ్డి, చందా మహేందర్‌గుప్తా, మాయ దశరథ, శేఖర్, డీవీఎన్ గౌడ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పాదరాజు ఉమాశంకర్, ఉడత భాస్కర్, లక్ష్మణ్, జంగారెడ్డి, చొక్కారెడ్డి, మాన శేఖర్, కౌన్సిలర్లు రత్నపురం బలరాం, జనగాం కవిత, నర్సింహాచారి, విజయ్, శ్రీశైలం, కపిల్, తదితరులు పాల్గొన్నారు.



# కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**వలిగొండ, ప్రభాతవార్త :**

కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజేపీ అధ్యక్షులు జీ.కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన దీక్ష చేస్తుండగా అక్రమంగా దీక్ష భగ్నం చేసినందుకు నిరసనగా బిజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్‌గాంధీ చౌరస్తాలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ .. భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, నిరుద్యోగులకు మోసపూరిత హామీలతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు నాగెల్లి సుధాకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు దంతూరి సత్తయ్య, అసెంబ్లీ కో.కన్వీనర్ రాచకొండ కృష్ణ, బిజేపీ జిల్లా నాయకులు బంధారపు రాములు, బచ్చు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు మారోజు అనిల్‌కుమార్, వెలిమినేటి వెంకటేష్, స్థానిక ఉపసర్పంచ్ మైసొల్ల మత్స్యగిరి, వార్డుమెంబర్ దోగిపర్తి సంతోష్, మండల ఉపాధ్యక్షుడు దయ్యాల వెంకటేష్, మండల సెక్రటరి సంకటబుద్ది హరికృష్ణ, బిజేవైఎం మండల అధ్యక్షులు రేగూరి అమరేందర్, అప్పిశెట్టి సంతోష్, బిజేవైఎం జిల్లా నాయకులు మైసొల్ల మత్స్యగిరి, బుంగమట్ల మహేష్, బుంగమట్ల శ్రీనివాస్, మైసొల్ల రమేష్, దంతూరి లక్ష్మయ్య, రాస శ్రీశైలం, వీరాచారి, తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యగిరి క్షేత్రంలో సీల్డ్ టెండర్ కామ్ బహిరంగ వేలం

**వలిగొండ, ప్రభాతవార్త :**

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 2023 -2024 సంవత్సరానికి గాను వివిధ రకాల వస్తువులు సరఫరా చేయడానికి సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు దేవస్థానం . వాల్ పోస్టల్, ఫ్లెక్సీలు, ఇన్విటేషన్ కార్డులు ప్రింటింగ్, తడకల పందిళ్ల ఆర్చీలు వేయుట, టిక్కెట్ పుస్తకాలు ముద్రణ, ఎలక్ట్రికల్ డెకరేషన్ మైక్ సెట్ ఏర్పాటు, రోజువారీగా కూరగాయలు సరఫరా, రోజువారీగా పాలు పెరుగు, రంగులు వేయుట, ఫర్నీచర్ సరఫరా మరమ్మత్తులు చేయుట, స్టేషనరీ సరఫరా చేయుట, శేషవస్త్రములు సరఫరా చేయుట తదితర సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి కల వారు ఈ నెల 21వ తేదీన గురువారం మధ్యాహ్నం 12 గంటల లోపు టెండర్లు వేయాలని, ఇతర వివరాలకు దేవస్థానం కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# కిషన్‌రెడ్డి అరెస్టు పట్ల నిరసన

**మోత్కూరు ప్రభాతవార్త:**

బిజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి అక్రమ అరెస్టు నిరసనగా గురువారం మున్సిపల్ కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఉపవాస దీక్ష చేస్తున్న కిషన్ రెడ్డిని పోలీసులు అకారణంగా దీక్షను భగ్నం చేసి, అరెస్టు చేయడం అన్యాయమని మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో స్థానిక చెరువు కట్ట వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నాగార్జున రెడ్డి, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు రాజు, తిరుమలేష్, మహిళా మరాటి విజయలక్ష్మి, ఉప్పలయ్య, శీను, రాములు, సంతోష్, వెంకటేష్, రాములుపాల్గొన్నారు

# శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీసీతారామాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రతి అమావాస్య రోజున జరుగు అన్నదాన కార్యక్రమానికి హైద్రాబాద్ వాస్తవ్యులు లేళ్ల రాజేంద్రప్రసాద్ రూ.3వేలు, ఎల్లోజు ఆగాచారి రూ.2,116లు, దుగ్యాల రవికుమార్ రూ.1000, బోద నవీన్‌కుమార్, లావణ్య దంపతులు 25 కేజీల బియ్యం దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ శ్రీసీతారామాంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, దేవాలయం తరుపున వారికి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట మండలం దాతర్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొల్ల గుడిసెలు గ్రామంలో చుక్కల పోచయ్య రైతు తన పాడి గేదకు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. గురువారం ఉదయం జరిగిన సంఘటన విషయాలు బాధిత రైతు తోటి రైతులు తెలిపిన ప్రకారం పాడి గేదెలను మేపడానికి రైతు తీసుకెళుతున్న సమయంలో దొడ్డి, పొలాల సమీపంలో శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలు చెందిన విద్యుత్ ప్రధాన తీగ తెగిపడింది. పాడి గేదె విద్యుత్ షాక్ గురై మృతి చెందింది. రైతుకు తన గేద విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు గుర్తించాడు. సుమారు రూ.లక్ష విలువ చేసే గేద రోజుకు ఐదు లీటర్ల పాలు ఇస్తుందని, దాని ద్వారా తన కుటుంబ పోషణ గడుస్తుందని రైతు తెలిపారు. పాడి గేద మృతితతో తనకు నష్టం జరిగిందని రోదించాడు. తనకు జరిగిన నష్టానికి విద్యుత్ శాఖ నిర్లక్ష్యమేనని తోటి రైతులు ఆరోపించారు. వెంటనే రైతుకు జరిగిన నష్టాన్ని విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.




# పత్తి పంటలను పరిశీలించిన ఏవో సుజాత

**మోటకొండూర్, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని ప్రత్తి పంటలను మండల వ్యవసాయ అధికారి సుబ్బూరి సుజాత గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రత్తి పంటలో పూతరాలడం, రసం పీల్చే పురుగు, ఆకు ముడత తెగుళ్లను గుర్తించారు. వాటి నివారణ రైతులకు పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతులు రేగు యాదయ్య, కొల్లూరి సిద్దయ్య భూమండ్ల వీరమల్లేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కిషన్‌రెడ్డి అరెస్టుకు నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**మోటకొండూర్, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు జోరుక ఎల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి బిజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి హైద్రాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలపై 24 గంటల నిరాహార దీక్షను కొనసాగిస్తుండగా పోలీసులు వారి దీక్షను భగ్నం చేసి అరెస్టు చేశారు. అందుకు నిరసనగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో గురువారం ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా కార్యదర్శి పీసరి తిరుమల్‌రెడ్డి, బిజేపీ రాష్ట్ర నాయకులు పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బైరుపాక స్వామి, మండల బిజేపీ కార్యదర్శి గాజుల బాలరాజ్‌గౌడ్, బీసీ మోర్చా మండల అధ్యక్షులు ఎగ్గిడి వెంకటయ్య, యువ మోర్చా మండల అధ్యక్షులు గాజుల ప్రవీణ్‌గౌడ్, సీనియర్ నాయకులు గద్దం రమేష్, సీసా మల్లేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భార్యభర్తల మృతికి బాధ్యులైన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకుంటాం

**వలిగొండ, ప్రభాతవార్త :**



మండలంలోని నాగారం గ్రామంలో విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందిన భార్యభర్తలు బండ జంగమ్మ, అంజయ్య మృత దేహాలను రామన్నపేట ఆసు పత్రికి గురువారం భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి వెళ్ళి సందర్శించి కుటుం బసభ్యులను ఓదార్చారు. విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకుంటామని, విద్యుత్ శాఖ ద్వారా ఒక్కొక్కరికి రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా వెంటనే మంజూరు చేయిస్తానని, మృతుల కుమారుడికి ఉద్యోగం ఇప్పిస్తానని అన్నారు. ఒకేసారి భార్యభర్తలు చనిపోవడం ఎంతో బాధాకరమని, ఇలాంటి పరిస్థితి ఏ ఒక్క కుటుంబానికి రాకూడదని ఆవేదన చెందారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ నూతి రమేష్‌రాజు, మాజీ జడ్పీటీసీ మొగిళ్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, బొళ్ల శ్రీను, వైస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రావు, మృతుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సైదిరెడ్డి గెలుపు లక్ష్యంగా పని చేయాలి

**-పట్టణ బిఆర్ఎస్ ఎన్నికల ఇంఛార్జ్ సత్యనారాయణరెడ్డి**

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని నేరేడుచర్ల పట్టణ బిఆర్ఎస్ ఎన్నికల ఇంఛార్జ్ కొణతం సత్యనారాయణరెడ్డి కోరారు. ఆయన గురువారం నేరేడుచర్లలోని బిఆర్ఎస్ పట్టణ కార్యాలయంలో బూత్ కమిటిల ఇంఛార్జ్‌ల ఎంపిక సమావేశంలో మాట్లాడుతూ నేటి నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శానంపూడి సైదిరెడ్డి గెలుపు కోసం విశ్రమించకుండా కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. రాజీ లేకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఎనలేని కృషి చేశారన్నారు. గతంలో ఏ శాసనసభ్యులు చేయని అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. అనంతరం పట్టణంలోని 15 బూత్ ఇంఛార్జ్ ల జాబితాను విడుదలచేశారు. ఈ సమావేశంలో పట్టణ ఎన్నికల పరిశీలకులు మన్సూర్ అలీ, మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు,



మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, కౌన్సిలర్లు షేక్ బాషా, తాళ్లూరి సాయి, అలక సరిత, అమరవరం లలిత, వేమూరి నాగవేణి, చెరువు సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెదసైదులు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు ఇంజమూరి రాములు, కరీముల్లా, బొడ్డుపల్లి సుందరయ్య, నక్క రమాదేవి, పులిజాల పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలి

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*

గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్ కోరారు. ఆయన గురువారం నేరేడుచర్లలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఉత్సవాల నిర్వాహకులు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా ఉత్సవాలు జరుపుకోవాలని, తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, కల్లూరు సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, బిజెపి జిల్లా అధ్యక్షుడు బాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, నాయకులు ఆకుల



జగతయ్య, ఇంజమూరి రాజేష్, మన్సూర్ అలీ, ఎల్.నాగార్జున, సుదర్శన తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో ఉచిత వైద్య శిబిరం

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో గురువారం కామినేని వైద్యబృందంవారిచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ పల్లెపంగు నాగరాజు ప్రారంభించారు. ఈ వైద్యశిబిరంలో కంటి పరీక్షలు, కంటి ఆపరేషన్లు, షుగర్, బిపి, కీడ్నీ సమస్యలు, గర్భసంచి సమస్యలు, ఫ్యామిలీ ప్లానింగ్, మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, దగ్గు, దమ్ము, ఆయాసం తదితర ఆరోగ్య సమస్యలపై ఉచిత వైద్య పరీక్షలు చేశారు. పరిసర ప్రాంతాల నుంచి అత్యధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సహకార సంఘం చైర్మన్



కొణతేటి కరుణాకర్‌రావు, ఎంపిటిసి నందిపాటి నాగవేణి గురవయ్య, పంచాయితీ కార్యదర్శి కె.పద్మ, గ్రామ వార్డుమెంబర్లు, గ్రామపంచాయితీ ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట


*ఆలేరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:*



బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళా అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పెద్దపీట వేస్తుందని బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు సీసా మహేశ్వరీ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్ఎన్ గార్డెన్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలేరు మహిళ భవన నిర్మాణానికి 50 లక్షల రూపాయలు నిదులు మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తున్నామని, మహిళా భవన నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ వహించి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే ఎల్లప్పుడు మహిళా సాధికారతకై పోరాడుతున్నారని మహిళల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజయ, పాము సువర్ణ, చీమ్మి బాగ్యలక్ష్మీ, జూకంటి బాగ్య, సుజాత, పద్మ, విజయలక్ష్మీ, పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన దిర్శించర్ల విద్యార్థులు

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్‌లో జరిగిన నియోజకవర్గస్థాయి పాఠశాలల వాలీబాల్ పోటీలలో అండర్ 17 నేరేడుచర్ల మండల జట్టులో మొదటి స్థానం, అండర్ 14 ద్వితీయ స్థానంలో బహుమతులు సాధించి జిల్లా స్థాయి జట్టుకు ఎంపికైన దిర్శించర్ల పాఠశాల విద్యార్థినీ విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు బట్టు మధు,ఉపాధ్యాయులు గురువారం అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థుల మానసిక వికాసం, ఆత్మ విశ్వాసంపెంపొందించడంలో క్రీడల పాత్ర గణనీయమైందన్నారు. ఈ సందర్భంగా శిక్షణ అందించిన పీఈటి ఎం.యాదగిరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.శ్రీదేవి, వి.శ్రీనివాసరావు, జె.శ్రీనివాస్, ఎన్.విజయ్‌కుమార్, ఎన్.కోటిరెడ్డి, సభియ,బి.శంకర్‌లు పాల్గొన్నారు.




# శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం పోలాల అమావాస్య సందర్భంగా, మాస శివరాత్రి సందర్భంగా మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు, శివపార్వతుల కల్యాణ మహోత్సవములు, అన్నప్రసాద వితరణ, మంత్రపుష్ప నీరాజనములు, హోరతులు,గుడిసేవలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ వల్రా వెంకటరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, సీత, లంకెల నర్సింహరెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*



వాసవి వనితాక్లబ్ సేవా కార్యక్రమాలలో గురువారం నేరేడుచర్లలో అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమావాస్యరోజు అన్నదానం విశిష్టమైనదిగా గుర్తించి వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌ను అరుణప్రసాద్ దంపతులు చిత్తనూరు విష్ణుమూర్తి జ్ఞాపకార్థం ఆయన సతీమణి ధనమ్మ కుమారులు చిత్తనూరి సత్యనారాయణ, చిత్తనూరి రామకృష్ణలు విరాళంగా ఇవ్వగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదట స్థానిక పోస్టా ఫీస్ వీధిలో పెద్దపంగు అచ్చయ్య మూత్ర పిండాలవ్యాధి బాధితుడికి రూ.5వేలు ఆర్థిక సహాయంతో పాటు 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ రాచకొండ విజయలక్ష్మి, వాసవి వనిత క్లబ్‌ల అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతకోటేశ్వరరావు, కోశాధికారి పొలిశెట్టి అశోక్, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్, ఊటుకూరి నటరాజ్, మాశెట్టి మోహన్, గరిణె వెంకటేశ్వర్లు, సింగిరికొండ లచ్చయ్య, మధు, గరిణె వాసు, పోతుగంటి సత్యనారాయణ, తడకమళ్ల పరమేశం, కందిబండ హరి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ రెండవ రోజు దీక్షలు

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*



ఈనెల 18 నుంచి 22వరకు నిర్వహించే పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని డిమాండ్ చేస్తూ నేరేడుచర్లలో చేపట్టిన ఎమ్మార్పీ ఎస్ ఎంఎస్‌పి దీక్షలు గురువారం రెండవరోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రడపల్లి చంద్రయ్య, నాయకులు ఇంజమూరి పున్నయ్య, నందిగామ వినోద్, ఇంజమూరి శ్రీను, ఉబ్బపల్లి సైదులు, మాతంగి విజయ్, నాగరాజు, మీసాల సురేష్, మీసాల అంజి, మొండికత్తి వెంకటి, వల్లపుదాసు శ్రీను, అరుణ్, నవీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం దోచుకుంటుంది : బిజెపి జాతీయ కార్యదర్శి అరవింద్

*తిరుమలగిరి 14 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటుందని బిజెపి జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ బూత్‌స్థాయి కార్యకర్తల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కెసిఆర్ అంటేనే ముక్క, సుక్క, రుక్క పాలసీ అని విమర్శించారు. కెసిఆర్ పాలనను పారదోలడానికి బూత్ లెవల్‌లో ప్రతి కార్యకర్త బార్డర్‌లో సైనికుల్లాగా పనిచేయాలని అన్నారు. అప్పుడే రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, ఎన్నికల చైర్మెన్ ఈటల రాజేందర్ నేతృత్వంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల గురించి గ్రామాల్లో ప్రతి ఇంటింటికి తెలియజేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వ అవినీతికి గోల్డ్ మెడల్ ఇవ్వొచ్చని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఏ టు జడ్ వరకు అన్ని స్కాంలేనని అన్నారు. కెసిఆర్ కాంగ్రెస్ ఒకటేనని అన్నారు. కెసిఆర్‌కు ఓవైసికి రాష్ట్రంలో దోస్తి ఉందన్నారు. బిజెపి కెసిఆర్ కలిసే ప్రసక్తే లేదని తెలిపారు. దేశంలో జరిగిన జి20 సభలలో మోడీ పాలనలో భారతదేశాన్ని ప్రపంచ దేశాల స్థాయిలో నిలబెట్టాడని అన్ని దేశాల ప్రజలు మోడీ పేరును ఉచ్చరించారని తెలిపారు. బిజెపిని గెలిపిస్తే ఆరాచకం అంతమవుతుంది : బిజెపి ఎన్నికల చైర్మెన్ ఈటల రాజేందర్‌రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఆరాచక పాలన అంతమవుతుందని బిజెపి ఎన్నికల చైర్మెన్ ఈటల రాజేందర్ అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి వాటిని మరిచారని అన్నారు. మహిళ సంఘాలకు మూడు నెలలకొకసారి చెల్లించే పావుల వడ్డీ 4 వేల కోట్ల రూపాయలు నాలుగున్నర సంవత్సరాల నుండి ఇవ్వడం లేదని చెప్పారు. కేంద్రం నుండి వచ్చే వడ్డీ మాత్రమే మహిళలకు అందుతుందన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే పది లక్షల వరకు మహిళలకు వడ్డీ లేని రుణం అందిస్తుందని చెప్పారు. అలాగే రెండు రకాల భీమా ప్రభుత్వ ఖర్చులతో మహిళలకు చెల్లిస్తుందని



అన్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పంట పెట్టుబడి కోసం ఎకరాకు పది వేల రూపాయలు ఇస్తుందని కేంద్ర ప్రభుత్వం 19 వేల రూపాయలు సంవత్సరానికి అందిస్తుందని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొంటుందని పందిరి సాగు, డ్రిప్ ఇరిగేషన్ వంటి వాటికి కెసిఆర్ ప్రభుత్వం స్వస్తి పలికారని బిజెపి అధికారంలోకి రాగానే సబ్సిడిపై వాటిని అమలు చేస్తామని చెప్పారు. దళిత బంధు బిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే అందుతుందని అర్హులైన లబ్దిదారులకు ఇవ్వడం లేదని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే పేద వాళ్లకే సంక్షేమ పథకాలు అందుతాయని పంట పెట్టుబడి ఇచ్చే 10 వేలు బడా రైతులకు ఇవ్వబోమని కౌలు రైతులకు కూడా ఇస్తామని అన్నారు. బూత్ లెవల్ కార్యకర్తలు కెసిఆర్ చెప్పిన మాయ మాటలను గ్రామాల్లో ప్రతి ఇంటింటికి చెప్పి బిజెపికి ఓటేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నియోజకవర్గ ఇన్‌చార్జి కపిలవాయి దిలీప్‌కుమార్, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, సుష్మిత, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిబాబా, పేరాల పూలమ్మ, పాల్వాయి రజిని, దీనదయాళ్, యాదగిరి, శోభరాణి తదితరులు పాల్గొన్నారు.




# వడ్ల లోడు లారీ బోల్తా

*తిరుమలగిరి 14 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో సూర్యాపేట జనగాం ప్రధాన రహదారిలో అంబేద్కర్ నగర్ సమీపంలో గురువారం ఉదయం లారీ బోల్తా పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బచ్చన్నపేట నుండి నకిరేకల్‌కు వడ్ల లోడుతో వెళ్తున్న లారీ నెంబర్ ఏపి 27 టి ఎక్స్ 4991 నెంబర్ గల లారీ డ్రైవర్ హుసాముద్దీన్ అతివేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ తిరుమలగిరి అంబేద్కర్ నగర్ కాలనీ వద్ద అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో బోల్తా పడిందని తెలిపారు. ప్రమాదంలో ఎవరు గాయపడ లేదని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పరిశుభ్రతతో ఫైలేరియా వ్యాధి దూరం

*తుంగతుర్తి 14 ప్రభాతవార్త*

ఇంటితో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధి రహిత సమాజాన్ని ఏర్పరచుకోవచ్చని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ సాహితి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఫైలేరియా వ్యాధిలో బోదకాళ్ల వాపు వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందితో పాటు వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఫైలేరియా వ్యాధిలో బోదకాళ్ల వాపు పెరగకుండా, ఇన్ఫెక్షన్ సోకకుండా మార్బిడిటీ మేనేజిమెంట్ కొరకు వ్యాధి గ్రస్తులకు రాష్ట్ర ప్రభుత్వం బకెట్, టవల్, టబ్బు, స్టూలు, మగ్గు, సబ్బు, ఆయింట్మెంట్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఫైలేరియా వ్యాధి క్యులెక్స్ దోమ వల్ల వస్తుందని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దానిలో భాగంగా నీటి నిల్వ లేకుండా చూసుకోవడంతో పాటు దోమలు పెరగకుండా ఉంచుకోవాలని అన్నారు. ప్రభుత్వం అందించే అన్ని సహాయక చర్యలు సంబంధిత



ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉన్నారని అన్నారు. మండల పరిధిలో 531 మంది వ్యాధిగ్రస్తులకు మార్బిడిటీ మేనేజిమెంట్ సామాగ్రి అందిస్తున్నామని అన్ని వైద్య సిబ్బంది అన్ని ఉప కేంద్రాలలో వ్యాధి గ్రస్తులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.భూక్య నాగు నాయక్, డా.యూన్సీ, ఇన్‌చార్జి ఏఎంఒ పాబుద్దిన్, హెచ్‌ఈఒలు నర్సయ్య, సూరి, హెల్త్ అసిస్టెంట్స్ భారతి, శైలజ, సోమయ్య, యాదగిరి, నర్సింహాచారి, నవీన్ కుమార్, నాగరాజు, గ్రామ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

*నూతనకల్ 14 ప్రభాతవార్త*

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఈ నెల 18 నుండి నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని ఎస్ఐ నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలోని యువకులు భక్తులు తాము ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు విగ్రహాల ఏర్పాటుకు తప్పకుండా అనుమతులు తీసుకోవాలని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. మండపాల వద్ద ఏలాంటి సంఘటనలు జరిగిన మండపాల నిర్వాహకులే బాధ్యత వహించాలని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# ధర్నా చేసిన నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

*నూతనకల్ 14 ప్రభాతవార్త*

దళిత బంధు పథకంలో అర్హులుగా ఎంపికైన మాదిగ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన మాదిగ సామాజిక వర్గం నాయకులు బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. కాగా బుధవారం నాడు శాంతియుతంగా ధర్నా నిర్వహించిన ముఖ్య నాయకులను గురువారం ఉదయం పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ధర్నా నిర్వహించే అధికారం ఉందని ధర్నా చేస్తే అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని అది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని



గ్రామం నుండి పెద్ద ఎత్తున గ్రామస్తులు రావడంతో వారికి మద్దతుగా స్టేషన్‌కు వచ్చి నిరసన తెలిపారు. నిరసన తెలుపుతున్న వారికి ఎమ్మార్పిఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు గ్రామస్తులు రాంబాబు, సాయిరెడ్డి, మల్లేష్, ప్రమీల, వీరమ్మ, భిక్షవమ్మ, శాంతమ్మ, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దళిత, బిసి బంధు ఎంపిక రాజ్యాంగబద్దంగా జరపాలని నిరసన

*నాగారం 14 ప్రభాతవార్త*




ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దళిత బంధు, బిసి బంధు పథకాల ఎంపిక రాజ్యాంగబద్దంగా జరపాలని గ్రామస్తులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులే పెట్టుకోవడంతో నిజమైన అర్హులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు అన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దక్కుతున్నాయే తప్ప సామాన్య ప్రజలకు దక్కడం లేదని ప్రజలు వాపోయారు. ప్రభుత్వ పథకాల విషయంలో స్థానిక శాసన సభ్యులు ఇష్టారీతిగా వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. బిసి బంధు దరఖాస్తులు చేసుకున్న వారికి గ్రామంలో విచారణ చేసి అర్హులైన నిరుపేదలకు మంజూరు చేయాలని స్థానిక ఎంపిడిఓ శోభరాణికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భిక్షం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తొలి పోరాటం రైతాంగ సాయుధ పోరాటం

*హుజూర్‌నగర్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*

దేశంలో నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన తొలి సాయుధ పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుయల్లావుల రాములు అన్నారు. గురువారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఆనాటి పోరాట యోధులకు అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైజాం దొరల దురాగతాలను ఎదురొడ్డి పోరాడింది కమ్యూనిస్టులేనన్నారు. కమ్యూనిస్టులు ఆనాడే సమసమాజ స్థాపన కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో భాగంగా స్వాధీనం చేసుకున్న భూములను పేదలకు పంపిణీ చేయడం, అన్యాయాలకు అ క్రమాలకు గురవుతున్న గ్రామ ప్రజలను విముక్తి చేయడం చేసిందన్నారు. దేశ చరిత్రలో స్ఫూర్తి నింపిన రైతాంగ సాయుధ పోరాటం మన ప్రాంతంలో జరగడం ప్రజల మద్దతు కమ్యూనిస్టులకు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. భూమికోసం, భుక్తి కోసం విముక్తి కోసం జరిగిన పోరాటాన్ని ఈనాడు కొన్నిపార్టీలు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీ కరిస్తున్నాయన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, నాయకులు కొప్పోజు సూర్యనారాయణ, యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, గుండా రమేష్, మామిడి వెంకయ్య, జడ వెంకన్న, సోమగాని కృష్ణ, పశ్య వెంకటరెడ్డి, చెన్నగాని సైదులు, జక్కుల రమేష్, గుండెబోయిన వెంకన్న, మామిడి నర్సయ్య, చింతకుంట్ల విజయ, చైతన్య, కొట్టు మోహన్‌రావు పాల్గొన్నారు.



## వ్యాపార ఔత్సాహికులకు రుణాలు ఇవ్వాలి

.... బ్యాంకు మేనేజర్‌కు వినతి

చండూరు,14సెప్టెంబర్,(ప్రభాతవార్త):



వ్యాపార ఔత్సాహికులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలని,లోన్ మేళా నిర్వహించాలని గురువారం ఐఎన్‌టియుసి , కాంగ్రెస్ బిసి సెల్ ఆధ్వర్యంలో ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి.రఫీ, కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ చండూరు మున్సిపల్ అధ్యక్షులు గండూరి నరసింహ ముదిరాజ్,ఉపాధ్యక్షులు గుంటి మధు, ప్రధాన కార్య దర్శి ఇడికుడ నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గంటెకంపు అశోక్,పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి అరెస్టుకు నిరసనగా ధర్నా,రాస్తారోకో

చండూరు రూరల్,14సెప్టెంబర్,(ప్రభాతవార్త):



భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు ,కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ బిజెపి ఆద్వర్యంలో గురువారం ధర్నా,రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు కొత్తపాటి సతీష్ మాట్లాడుతూ గత 9సంవత్సరాలుగా కెసిఆర్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తూ,నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువకులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.కిషన్‌రెడ్డి శాంతియుతంగా ధర్నా చేస్తుంటే కెసిఆర్ ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయించడం ధారుణమని ,కెసిఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని సతీష్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మున్సిపల్ అధ్యక్షులు కొరిమి ఓంకారం,అన్నెపర్తి యాదగిరి,ప్రధాన కార్యదర్శులు ముదిగొండ ఆంజనేయులు,పందుల సత్యం, యువమోర్చా అధ్యక్షులు సోమ శంకర్, ఇడికోజు నాగరాజు, పుల్లయ్య, మంచుకొండ సాగర్, యువమోర్చా నాయకులుమన్నెం ప్రవీణ్, మాదగోని స్వామి, కటికం నరేష్, వేముల పవన్, భూతరాజు వేణు, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన దైద రవీందర్

కేతేపల్లి, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త):



కేతేపల్లి మండలం గుడివాడ గ్రామం కులాంతర వివాహం చేసుకున్న ఆదర్శ నవదంపతులు మహేష్ రిషిత పెళ్ళైన 28 రోజులకే నిన్న రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఈ వార్త తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని గురువారం కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రిలో వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యంగా ఉండాలని భగవంతుడు మీకు మనో నిబ్బరాన్ని ఇవ్వాలని కోరుతూ ఆర్థిక సహాయం చేశారు. వీరితో పాటు మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, నకిరేకల్ మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి,గుడివాడ మాజీ సర్పంచ్ షేక్ లతీఫ్, కాంగ్రెస్‌నాయకులు జగన్నాధం, గుడివాడ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు లింగయ్య మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బిసి గురుకులంలో ఘనంగా హిందీ దివాస్

నాగార్జునసాగర్,సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త):



నాగార్జునసాగర్ బిసి గురుకుల పాఠశాలలో గురువారం హింది దివాస్‌ను ప్రిన్సిపాల్ రజనీకాంత్, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.హిందీ భాష జాతీయ భాషగా 1949 సంవత్సరంలో రాజ్యాంగం ఆమోదించింది. హిందిని జాతీయ సెప్టెంబర్ 14న హింది దివాస్‌ను నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటిపి రమేష్,అక్బర్, నూర్జహాన్, రషీత్ తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్య బోనాలు విజయవంతం చేయాలి

చండూరు,14సెప్టెంబర్,(ప్రభాతవార్త):



శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల కార్యక్రమం విజయవంతం చేయాలని చండూరు గౌడ సంఘం అధ్యక్షుడు భీమనపల్లి శేఖర్ గౌడ్ అన్నారు. గురు వారం ఆయన దేవాలయం వద్ద ఏర్పాట్లు పరిశీలించారు.అనంతరం విలేకరులతో మాటాడుతూ గౌడ కులస్తులు కాటమయ్య బోనాల కార్య క్రమాన్ని శనివారం నిర్వహించాలని కోరారు.దేవాలయానికి రంగు, విద్యుత్ ,అలంకరణ తదితర ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలిపారు.ప్రతి కుటుంబం పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొగుదాల దశరథ,బొమ్మగాని కృష్ణయ్య, మొగుదాల శేఖర్,అనంతుల మల్లేశం,పందుల వెంటేశం, మొగుదాల శ్రీనివాసులు, మొగుదాల చిన్నదశరథ, పాలకూరి శ్రీను, సరికొండ రమేష్, స్వామి,బోడ మోహన్, చనగాని కిరణ్, మొగుదాల వెంకన్న, ప్రశాంత్, మామిడి రాజు, బెల్లంకొండ శేఖర్, పందుల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ పంటలపై రైతులు దృష్టిసారించాలి

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త



ప్రస్తుత పరిస్థితుల్లో వరికి ప్రత్యామా న్నయంగా ఆయిల్‌ఫామ్ పంటలపై రైతులు దృష్టిసారించాలని పతంజలి ఫుడ్స్ బిజినెస్ అధికారి పూల మల్లేశం, జనరల్ మేనేజర్ పీవీ రమణ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఉరుమడ్ల గ్రామ శివారులోని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నేరడ గ్రామ పరిధిలోని చిట్యాల వైస్ ఎంపిపి మర్ల అలివేలు రాంరెడ్డిలకు చెందిన వ్యవసాయ క్షేత్రాల్లో సాగు చేయబడుతున్న ఆయిల్‌ఫామ్ తోటలను గురువారం పతంజలి పొడి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అధికారుల బృందం సభ్యులు వేర్వేరుగా పరిశీలించారు. ఈ సందర్బంగ వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌ఫామ్ తోటలను పెంచేందుకు సబ్సిడీ ఇస్తుందని, ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజిఎం యాదగిరి, జిల్లా మేనేజర్ నర్రా రవీందర్‌రెడ్డి, నకిరేకల్ క్లస్టర్ ప్లాంటేషన్ అధికారి నేలపట్ల రవీందర్, ఫీల్డ్ అధికారి కట్టంగూరి రాము, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, వెంకన్న, రైతులు పాల్గొన్నారు.




## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

మర్రిగూడ, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త



మండల పరిధిలోని అజిలాపురం గ్రామానికి చెందిన అల్లువల దుర్గాగౌడ్‌కు మాజీ ఎమ్మెల్యే, బిజెపి జాతీయ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ. 20 వేల చెక్కును గురువారం మండల బిజెపి అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో లబ్దిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, ఎలిమినేటి సత్తిరెడ్డి, జమ్ముల వెంకటేష్‌గౌడ్, సెగ్గోజు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రామపంచాయితీ అవార్డు అందుకున్న సర్పంచ్ కల్లు స్వాతి నవీన్‌రెడ్డి

మర్రిగూడ, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త



స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ - 2023లో భాగంగా మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామపంచాయితీ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయితీగా ఎంపికైంది. ఈ క్రమంలో గురువారం హైద్రాబాద్‌లోని టిఎస్ఐఆర్‌డిలో రాష్ట్ర పంచాయితీరాజ్‌శాఖ మ ంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ కల్లు స్వాతి నవీన్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి అక్షితలు అవార్డును అందుకున్నారు. ఈ కార క్రమంలో జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిపివో విష్ణువర్ధన్‌రెడ్డి, డిఆర్‌డివో కాళిందిని, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ శంకర్‌బాబు, మొహినుద్దీన్, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

## కాటమయ్య బోనాలు విజయవంతం చేయాలి

చండూరు,14సెప్టెంబర్,(ప్రభాతవార్త):



శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల కార్యక్రమం విజయవంతం చేయాలని చండూరు గౌడ సంఘం అధ్యక్షుడు భీమనపల్లి శేఖర్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన దేవాలయం వద్ద ఏర్పాట్లు పరిశీలించారు.అనంతరం విలేకరులతో మాట్లాడతూ గౌడ కులస్తులు కాటమ్మ బోనాల కార్యక్రమాన్ని శనివారం నిర్వహించాలని కోరారు.దేవాలయానికి రంగు, విద్యుత్ ,అలంకరణ తదితర ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలిపారు.ప్రతి కుటుంబం పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొగుదాల దశరథ,బొమ్మగాని కృష్ణయ్య, మొగుదాల శేఖర్,అనంతుల మల్లేశం,పందుల వెంటేశం, మొగుదాల శ్రీనివాసులు, మొగుదాల చిన్నదశరథ, పాలకూరి శ్రీను, సరికొండ రమేష్, స్వామి,బోడ మోహన్, చనగాని కిరణ్, మొగుదాల వెంకన్న, ప్రశాంత్, మామిడి రాజు, బెల్లంకొండ శేఖర్, పందుల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలి: కలెక్టర్ ఆర్.వి.కర్ణన్




**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలు అనుసరించి రానున్న సాధారణ ఎన్నికల్లో ఎన్నికల విధులను ఎన్నికల అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించే విధంగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జియం కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో ఆర్ఓలు,ఏఆర్ఓలు, సెక్టార్ అధికారులు, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, పోలీస్ అధికారులు, పోలీస్ సెక్టార్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, ఎస్పి అపూర్వరావు,అధనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎన్నికలకు ముందు , ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలింగ్ అనంతరం వివిధ స్థాయిలో ఎన్నికల విధులు నిర్వహించవలసిఉంటుందని జిల్లా స్థాయి నుండి మండల గ్రామ స్థాయి వరకు ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది ఎన్నికల కమీషన్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని,తమ విధులను నిబద్ధతతో నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ఉన్న 6 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధులు పర్యవేక్షణ 179 మంది సెక్టార్ అధికారులను పోలీస్‌సెక్టార్ అధికారులను నియమించామని తెలిపారు.ఒక సెక్టార్ పరిధిలో 10 నుండి 12 పోలింగ్ స్టేషన్‌లు ఉంటాయని తెలిపారు. పోలింగ్ ముందు పోలింగ్ లొకేషన్‌లు,ఓటర్లు, వల్నరెబిలిటి మ్యాపింగ్,పోలింగ్ తర్వాత బాధ్యతలు ఉంటాయని అన్నారు. పోలింగ్ నిర్వహణకు ముందు సెక్టార్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్ పరిశీలించాలని, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పన పరిశీలించాలని నూతన పోలింగ్ కేంద్రాలపై విస్తృత ప్రచారం కల్పించాలని ఎప్పటికప్పుడు నిర్ణీత ఫార్మాట్‌లో రిపోర్ట్ చేయాలని సూచించారు. జిల్లాలో 1766 పోలింగ్ కేంద్రాలకు గాను 541 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించినట్లు తెలిపారు.పోలింగ్ రోజు రిజర్వ్ ఈవిఎం యంత్రాలు, ఎక్స్‌ట్రా పవర్ బ్యాక్‌లు సేకరించాలని, ప్రతిపోలింగ్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని పోలింగ్‌కేంద్రం వద్ద అవసరమైన భద్రత ఉండేలా చూసుకోవాలని పోలింగ్ ప్రక్రియ సమయంకు ప్రారంభం అయ్యేలా, మాక్‌పోల్ నిర్వహణ, పోలింగ్ సిబ్బందికి చివరి నిమిషంలో వచ్చే సందేహాలను నివృత్తి చేయాలని, పోలింగ్ బూత్ వద్ద ఓటరు సహాయ కేంద్రాల ఏర్పాటు పరిశీలించాలనికంట్రోల్ రూమ్ పాంపాలని తెలిపారు.ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నిబంధనలు ప్రకారం ఎటువంటి పొరపాట్లు రాకుండా చూసుకోవాలని, ఎన్నిలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని ఒకటి రెండు సార్లు విషయాలు తెలుసుకొని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎస్.పిఅపూర్వరావు మాట్లాడుతూ ఎన్నికలలో పోలీస్‌శాఖ ద్వారా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సరిహద్దురాష్ట్రాలు, జిల్లాలో చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ ఎన్నికల ముందు ఎన్నికల సందర్భంగా, ఎన్నికల పోలింగ్ అనంతరం అధికారులు, సెక్టార్ అధికారులు,పోలీస్ అధికారులు నిర్వహించవలసిన బాధ్యతలు గురించి అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓలు, డిఎస్‌పిలు, పోలీస్ అధికారులు, సెక్టార్ అధికారులు, నోడల్ అధికారులు, ఎంపిడిఓలు, తహాశీల్దార్‌లు పాల్గొన్నారు.



# సోనియాగాంధీ బహిరంగ సభకు తరలిరండి



**4 కోట్ల తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ అధికారాన్ని కోరుతున్నారు**

**నల్లగొండలో పోటీ చేసేది నేనే .. 50వేల మెజార్టీ గెలిచేది పక్క**

**పాత్రికేయుల సమావేశంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**భువనగిరి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ దేవత సోనియాగాంధీ ఈ నెల 17న హైద్రాబాద్ నగరంలో జరిగే భారీ బహిరంగ సభకు హాజరవుతున్నారని, ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు లక్షలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని టీపీసీసీ స్టార్ క్యాంపెనర్ మరియు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం భువనగిరిలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ బహిరంగ సభకు వచ్చే జనాన్ని చూసి కేసిఆర్, ఆయన కొడుకు కేటీఆర్ అధికారంపై ఆశలు వదులుకోవాలని అన్నారు. తెలంగాణలో యువత రాష్ట్రం కోసం బలిదానాలు చేసుకుంటున్నారని చూసి చలించిపోయి ఆంధ్రలో పార్టీ భూస్థాపితం అవుతుందని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మహోన్నతమైన ప్రజా నాయకురాలు సోనియాగాంధీ అని ఆయన అన్నారు. సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వకపోతే ఎప్పటికి రాకపోయి ఉండేదని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా సోనియాగాంధీ సభకు తరలి రావడానికి సిద్ధమవుతున్నారని తెలిపారు. గతంలో కేసిఆర్ కొంగర కలాన్‌లో రూ.500ల కోట్లు ఖర్చు పెట్టి 4లక్షల మంది రాలేదని ఎద్దేవా చేశారు. సోనియాగాంధీ పాల్గొనే సభకు 10లక్షల మంది వచ్చి విజయవంతం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ పౌరుషం కావాలా .. బానిసత్వం కావాలా అంటూ మంత్రి కేటీఆర్ మాట్లాడుతున్నారని, ఎవరికి అపాయిమెంట్ ఇవ్వలేని ముఖ్యమంత్రి పెద్ద నియంత అని విమర్శించారు. కేటీఆర్ పనికిరాని ప్రకటనలు చేస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలు రాగానే దళిత బంధు లాంటి పథకాలు తీసుకువస్తూ ఓట్ల గారడి కేసిఆర్ ఛేస్తున్నాడని ఎన్నిక సమీపిస్తున్న నేపథ్యంలో పాలమూరు ప్రాజెక్టు పేరుతో 23 మోటర్లలో ఒక మోటార్ మాత్రమే రేపు ప్రారంభించడానికి ఏర్పాటు చేస్తున్నారని ఎంపీ విమర్శించారు. మూడు లక్షల ఇల్లు కట్టామని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ ఇల్లును అన్ని వారి పార్టీ కార్యకర్తలకే ధారాదత్తం చేసిందని, భువనగిరి పట్టణంలో అంబేద్కర్ భవనంకు రూ.5కోట్లు కూడా ఇవ్వలేని దివాలా కోరు ప్రభుత్వం అని విమర్శించారు. రోడ్ల వెడల్పు పేరుతో ప్రజల ఆస్తులను కూల్చివేసి నష్టపరిహారం ఇవ్వకపోగా మోసం చేశారని అన్నారు. ఉద్యోగ నియామక నోటిఫికేషన్‌లు రద్దు చేసి మద్యం టెండర్ల ద్వారా వేలకోట్ల వసూలు చేశారని ఆరోపించారు. కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంగా ఉండి కష్టపడి పనిచేయాలని .. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కోమటిరెడ్డి అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్ని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అమలు చేస్తుందని తెలిపారు. ఈ నెల 18న ఏఐసీసీ సభ్యులు చంద్రశేఖర్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం కావడానికి విచ్చేస్తున్నారని తెలిపారు. విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం కావడానికి విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, పోతన ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్,పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, పంజాల రామాంజనేయులుగౌడ్, బీర్ల ఐలయ్య, దేవరకొండ నర్సింహాచారి, గ్యాస్ చిన్న సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన

# నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి



**నకిరేకల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** ఇటీవల విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన మంత్రి కేటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. ఎమ్మెల్యే బిఆర్ఎస్ టికెట్ తనకు ప్రకటించిన సందర్భంగా మంత్రి కేటిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# నెంబర్ ప్లేట్ లేని 21 వాహనాలు సీజ్..

**అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలి**

**మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబు**



**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** నెంబర్ ప్లేట్, సరైన పత్రాలు లేకుండా విచ్చలవిడిగా తిరుగుతున్న వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝులిపించారు. మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి అదేశాలతో గురువారం మిర్యాలగూడ పట్టణంలోని నెంబర్లు లేకుండా తిరుగుతున్న ద్విచక్రవాహనాలను ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబు తమ సిబ్బందితో 21 వాహ నాలను పట్టుకొని వాటిని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యాజమానులు చూపించిన ధృవపత్రాలను పరిశీలించి జరిమానా విధించడం జరిగిందన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు నెంబర్ ప్లేట్లు చేయించినట్లు తెలిపారు. అదే విధంగా ప్రతి రోజు కూడా నెంబర్ ప్లేట్ లేని, సరైన ధృవత్రాలు లేని వాహనాలు కూడా సీజ్ చేయడం జరుగుతుందన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై తిరుగుతున్న అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉంటూ వారి సమాచారాన్ని ప్రజలకు, పోలీస్ వారికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు సుమాన్, రాజుయాదవ్, హోంగార్డ్ కోడిరెక్క కిరణ్‌కుమార్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో బాలుడు మృతి



**కోదాడ రూరల్, ప్రభాతవార్త :** విద్యుద్ఘాతంతో ఏడాది వయస్సు కలిగిన బాలుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామ ంలోని ఎస్సీ కాలనీలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన పాముల వెంకట నారాయణ చిన్న కుమారుడు బిట్టు(1) గురువారం ఉదయం ఇంట్లో ఆడుకుంటూ విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. వెంకటనారాయణ తండ్రి గతేడాది అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటి నుండి కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయి అన్నీ తానై కుటుంబాన్ని పోషిస్తున్న సమయంలో కుమారుడు మృతితో కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. వెంకటనారాయణ కుటుంబం కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కనీసం ఉండడానికి ఇల్లు కూడా సరిగా లేకపోవడంతో ప్రభుత్వం తరపున కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామ పెద్దలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.